జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 19 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 42 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత ఋతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## చారిత్రక కట్టడాలకు నష్టం చేయకూడదు

- పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై హైకోర్టు
- తదుపరి విచారణ 22వ తేదీకి వాయిదా

హైదరాబాద్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): హైదరాబాద్ లోని పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై

మిగతా1 2లో..

## స్కూల్ అసిస్టెంట్ పోస్టులపై జోక్యం చేసుకోలేం

- స్పష్టం చేసిన తెలంగాణ హైకోర్టు
- టీచర్ల పదోన్నతుల పిటిషన్‌ను విచారణ

హైదరాబాద్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): పదోన్నతులు, బదిలీలతోపాటు నియామకాల ద్వారా ప్రభుత్వం చేపట్టిన స్కూలు అసిస్టెంట్ పోస్టుల భర్తీ ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం

మిగతా 2లో..



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో రెండో రోజు కూడా కీలక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్న జపాన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి. మొదటి రోజు మారుబెనీ సహా పెద్ద పెద్ద కంపెనీలతో ఒప్పందం జరిగితే రెండో రోజు కూడా అదే జోరు కొనసాగింది. తెలంగాణలో కొత్త నిర్మించబోతున్న ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భాగం పంచుకునేందుకు చాలా కంపెనీలు ఉత్సాహం చూపుతున్నాయి. ఎన్‌టీటీ డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్‌క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందాయి ఈ సంస్థలు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు రూ. 10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్నాయి.

# డేటా సెంటర్ హబ్‌గా బలపడుతున్నాం

- ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్ నిర్మిద్దాం
- రాష్ట్రంలో అందుబాటులో ప్రతిభావంతులైన నిపుణులు
- డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుంది
- భారీ పెట్టుబడుల ఒప్పందంపై సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
- ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్
- జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలతో రేవంత్ పిలుపు

హైదరాబాద్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు.

మిగతా 2లో..

## జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

**రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు**

**సీఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఒప్పందం**

హైదరాబాద్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ- డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ

మిగతా 2లో..

## భగవద్గీత, నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

- యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్
- భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించు కున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం




చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## పేదవాడి కన్నీటిని తుడవటానికే భూభారతి చట్టం

**పార్ట్- బిలో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం**

- అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు.. త్వరలో భూభారతి టోల్‌ఫ్రీ నెంబర్
- గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు
- ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే ఆ చట్టం పేదవాడికి చుట్టంలాగా ఉండాలి
- ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుంది
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం
- రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం
- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సీతక్క
- ములుగు జిల్లాలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు ప్రారంభం
- హాజరైన మంత్రి పొంగులేటి, మంత్రి సీతక్క మంత్రి కొండా సురేఖ



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి): గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ -బిలో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుండి ఏడు లక్షల వరకు వ్యవసాయ



భూములు ఉన్నాయని,ఈ భూములకు భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శుక్రవారం ములుగు జిల్లావెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్,ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,ప్రిన్సిపాల్ సెక్రటరీ సిసిఎల్ఏ రెవెన్యూ

మిగతా 12లో..

## హైదరాబాద్‌లో వర్షబీభత్సం

- పలు ప్రాంతాల్లో భారీ వర్షం
- కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు
- పలుచోట్ల కూలిన చెట్లు.. ట్రాఫిక్‌కు అంతరాయం
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్ ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్ రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

మిగతా 2లో..

## ట్రైన్‌లో అత్యాచారం ఘటన అంతా ఉత్తిదే

**యువతి నాటకం నడిపినట్లు గుర్తించిన పోలీసులు**

హైదరాబాద్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ట్రైన్‌లో అత్యాచారయత్నం ఘటన కేసు ఇప్పుడు సంచలన మలుపు తిరిగింది. యువతి పై జరిగినదన్న అత్యాచారం అబద్ధంగా తేలింది. ఈ కేసులో రైల్వే పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ట్రైన్ లోనుండి జారిపడిన యువతి, అనంతరం తనపై అత్యాచారం జరిగిందని కథ అల్లింది. ఆమె కథనాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో అనుమానితులుగా 100 మందిని పోలీసులు విచారించగా, అసలు విషయానికి దగ్గరయ్యారు. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు 250 సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించారు. అనేక కోణాల్లో వీడియోలను అధ్యయనం చేసిన అనంతరం, యువతి కథనాల్లో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడ్డాయి.

మిగతా 12లో..

## మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బీఆర్ఎస్

**మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా**

**ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ- చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి

మిగతా 12లో..

# సంపాదకీయం

## ప్రజా సమస్యలపై పోరాడేదెవరు ?

దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడింది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడిక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక,ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరిస్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్దానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్దికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్దం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడింది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా..వారిలో నిజాయితీ కానరావడం లేదు. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఎ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోంది. ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కులగణన కూడా కేవలం రాజకీయ లబ్ది కోసం తప్ప మరోటి కాదు. నిరుద్యోగం పెరిగింది. ఉన్న ఉద్యోగాలు ఊడి పోతున్నాయి. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ బలంగా నాటుకుంది. కార్పొరేట్ శక్తుల ప్రభావం ప్రభుత్వ పాలనలోకి చొచ్చుకొచ్చేందుకు తలుపులు తెరిచారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయి. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ప్రజలు గుర్తించారు. ఈ మేరకు దగాపడ్డ వర్గాలను కలుపుకుని ఉద్యమించేందుకు ఉద్యుక్తులు కావాల్సి ఉంది. ప్రజలే తమ సమస్యలను ఎజెండాగా చేయాలి. ఆయా రంగాల్లో ఉన్న వారిని గుర్తించి సమస్యలపై జాతీయస్థాయి పోరాటాలు ఉధృతం చేయాలి. ఇందుకు కలసివచ్చే రాజకీయ పార్టీలను కూడా కలపుకుని పోవాలి. ట్రంప్ సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆర్థివేత్తలు అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. పెరిగిన ధరల వలన కొనుగోలు శక్తి తగ్గుతోంది. పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించకపోవడం వలన రవాణాఛార్జీలు పెరిగి ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. విపక్షాలు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి.

## చారిత్రక కట్టడాలకు నష్టం చేయకూడదు

**మొదటిపేజీ తరువాయి..**

విచారణ జరిగింది. యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహ్మద్ రహీం ఖాన్ వేసిన పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ జరిపింది. మెట్రో నిర్మాణం వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని ఫౌండేషన్ తన పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏఏజీ వాదనలు వినిపించారు. పురావస్తుశాఖ గర్తించిన చారిత్రక కట్టడాలకు నష్టం లేకుండా చూస్తున్నామని ఈ సందర్భంగా ఏఏజీ కోర్టుకు వివరించారు. చారిత్రక కట్టడాలను కూలగొట్టడం లేదని అన్నారు. పరిహారం చెల్లించాకే స్థలాలు సేకరించి నిర్మాణాలు చేపడతామని తెలిపారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి ఏఏజీ టైం కోరారు. ధర్మాసనం స్పందిస్తూ మెట్రో నిర్మాణ పనుల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని సూచనలు చేసింది. పురావస్తుశాఖ గుర్తించిన చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టకూడదని ఆదేశించింది. ఈ నెల 22 లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన ఉన్నత న్యాయస్థానం పిటిషన్‌పై తదుపరి విచారణను 22కి వాయిదా వేసింది.మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుంచి చంద్రాయణ్‌గుట్ట వరకు చేపడుతున్న మెట్రో రైలు నిర్మాణం వల్ల చారిత్రక కట్టడాలకు ముప్పు ఏర్పడుతుందని మహ్మద్ రహీం ఖాన్ పేర్కొన్నారు. మెట్రో మార్గానికి సమీపంలో చార్మినర్, ఫలక్‌నూమా ప్యాలెస్‌తో పాటు పురానా హవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ హెరిటేజ్ చట్టం 2017 ప్రకారం చారిత్రక కట్టడాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణ పనులను ఆపేలా ఆదేశాలివ్వాలని ప్రజాప్రయోజన వ్యాజ్యంలో కోరారు.మెట్రో రైలు నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని, చారిత్రక కట్టడాలను పరిరక్షించడానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారో నివేదిక సమర్పించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ కోరారు. హైకోర్టు లేదా నిపుణుల కమిటీ ఆమోదం తర్వాత మెట్రో రైలు పనులు ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేయాలని మహ్మద్ రహీం తన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్‌బోర్డు సీఈఓను ప్రతివాదులుగా చేర్చారు.



# హైదరాబాద్‌లో వర్షబీభత్సం

**మొదటిపేజీ తరువాయి..**

హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు- చేసుకుంది. బషీర్‌బాగ్‌లో పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్యాంక్ బండ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వెళ్లే రోడ్డులో చెట్టు- కూలిపోయి.. వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

లంగర్ హౌస్ బాపునగర్ కాలనీలో చెట్టు కూలి.. రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని చోట్ల గాలి వానకు చెట్లు విరిగిపడ్డాయి.దీంతో రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్,కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ , ఏరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ-, కొండాపూర్, భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో పలు చోట్ల గాలి వాన కురిసింది. నగరంపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎండగా ఉన్న వాతావరణం.. ఒక్కసారిగా మారిపోయింది. చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. దట్టమైన మేఘాలతో పగలే చీకట్లు అన్నట్లుగా వాతావరణం మారిపోయింది. ఈ నేపథ్యంలో సహాయక చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. కూలిన చెట్లను వెంటనే తొలగించాలని డీఆర్ఎఫ్ సిబ్బందిని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి భారీ వర్షం పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రోడ్లపై నీరు నిలిస్తే వెంటనే తొలగించాలని పొన్నం సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు.

## జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

**మొదటిపేజీ తరువాయి..**

విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు-బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ- డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిలో విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ-, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ- డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది.



## స్కూల్ అసిస్టెంట్ పోస్టులపై జోక్యం చేసుకోలేం

**మొదటిపేజీ తరువాయి..**

చేసింది. ఎస్జీటీలకు పదోన్నతులు ద్వారా ఎంత నిష్పత్తిలో స్కూలు అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని తేల్చి చెప్పింది. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు, ప్రత్యక్ష నియామకాలకు సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ కె.కిరణ్ కుమార్ మరో 19 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పి శ్యాంకోశీ, జస్టిస్ నందికొండ నర్సింగరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. 1999 నాటి జీవో 108 కింద స్కూలు అసిస్టెంట్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోందని అన్నారు. స్కూలు అసిస్టెంట్ పోస్టుల్లో పదోన్నతుల ద్వారా ఎస్జీటీలకు 20 శాతం అంతకంటే తక్కువగా ఉండేలా చూడాలని, అదే విధంగా ప్రత్యక్ష నియామకాల ద్వారా 80 శాతం అంతకంటే ఎక్కువగా ఉండేలా చూడాలని తెలిపారు. ఏర్పడిన ఖాళీలను నోటిఫై చేసి డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.వాదనలను విన్న ధర్మాసనం ప్రస్తుత పిటిషనర్లు బీఈడీ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని నిరుద్యోగులని పేర్కొంది. ప్రస్తుతం స్కూలు అసిస్టెంట్ పోస్టులను ప్రత్యక్ష నియామకాల ద్వారా 33.33 శాతం, ఎస్జీటీలకు పదోన్నతులు, బదిలీల ద్వారా 66.66 శాతం భర్తీ చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయమని తెలిపింది. ఎస్జీటీ పదోన్నతులు ప్రభుత్వ విధాన నిర్ణయమని స్పష్టం చేసింది. పాలసీ రూపకల్పనలో భాగంగా ఎస్జీటీలకు పదోన్నతుల కల్పనపై ప్రభుత్వం నిర్ణయించిన నిష్పత్తిని మార్చాలని ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. పిటిషనర్లు వ్యక్తిగతంగా కానీ, ప్రతినిధి ద్వారా గానీ తమ అభ్యర్ధనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవచ్చంటూ పిటిషన్‌పై విచారణను మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# డేటా సెంటర్ హబ్‌గా బలపడుతున్నాం

**మొదటిపేజీ తరువాయి..**

హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్, 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఫస్ట్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు ఇది దోహదం చేస్తుంది. హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్, 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్



మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఫస్ట్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు ఇది దోహదం చేస్తుంది. మరోవైపు టోక్యోలో నిర్వహించిన ఇండియా - జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర బృందం సమావేశం అయింది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఏఐ డేటా సెంటర్లు, ఈవీ, టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం ప్రచార వీడియోలను రేవంత్ రెడ్డి బృందం ప్రదర్శించింది. భారత్, జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్ నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు వికారాబాద్ జిల్లా రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలని జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ రాష్ట్ర అధికారిక బృందం పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించింది. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రోడ్ షోలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టు-బడలు పెట్టేందుకు రావాలని సాదరంగా ఆహ్వానించారు. దేశంలోనే కొత్త రాష్ట్రం.. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణ మీకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతోంది.. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అని పిలుస్తారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. ఈ రోజు తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోంది,' అన్నారు.టోక్యో చాలా గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణ కలిగినవారు. మీ నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడానికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నాను,..' అని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని జపాన్ వ్యాపారవేత్తలకు మాటిచ్చారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబులిటీ- సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టె-క్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టాలని.. భారత్, జపాన్ కలిసికట్టు-గా ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్ భారత్-జపాన్ మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాల గురించి మాట్లాడారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ.. తెలంగాణతో సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీ-గా హైదరాబాద్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, దేశంలోనే అద్భుతంగా నిర్మించ తలపెట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ పై ప్రచార వీడియోలను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికపై ప్రదర్శించింది. ఎలక్ట్రానిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్ టైల్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో జపాన్ కంపెనీలకు తెలంగాణలో పెట్టు-బడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు. రోడ్‌షో తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం మరియు జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైంది.




**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

**టెండరు ప్రకటన నం. 24 to 26_DRM_W_HYB_25 dt.16/04/2025**
PUB/0407

భారత రాష్ట్రపతి తరపున, డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, **దక్షిణ మధ్య రైల్వే**, సికింద్రాబాద్ వారు కింది పనుల కోసం **08/05/2025** సాయంత్రం 15.00 గంటల వరకు **ఇ-ప్రొక్యూర్‌మెంట్** ద్వారా ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

**టెండర్ నం.:** 24_DRM_W_HYB_25 **పని పేరు:** హైదరాబాద్ డివిజన్: SC-MUE సెక్షన్: 2025-26 సంవత్సరానికి దుర్బలమైన RUBల వద్ద లాగింగ్ సమయంలో వర్షపు నీటిని పంపింగ్ చేయడం **సుమారు విలువ (రూ): 1,33,35,007, ఇఎండి (రూ): 2,16,700**

**టెండర్ నం.:** 25_DRM_W_HYB_25 **పని పేరు:** హైదరాబాద్ డివిజన్: SC-MUE సెక్షన్: SC-MUE విభాగంలో ఇప్పటికే ఉన్న ROBల (10 Nos.) వద్ద స్టాండర్డ్ క్రాష్ బారియర్స్ ఏర్పాటు. **సుమారు విలువ (రూ): 1,06,72,041, ఇఎండి (రూ): 2,03,400**

**టెండర్ నం.:** 26_DRM_W_HYB_25 **పని పేరు:** హైదరాబాద్ డివిజన్: ఎ) SSE/W/GOC అధికార పరిధిలోని లాన్సర్ బ్యారక్స్ కాలనీలో ORH అనుబంధ భవనం B&C యొక్క ఇంప్రూవ్‌మెంట్స్/రెనొవేషన్ మరియు బి) SSE/W/CKL అధికార పరిధిలోని రైలు కలరాంగ్ డైనింగ్ హాల్ యొక్క ఇంప్రూవ్‌మెంట్స్/రెనొవేషన్. **సుమారు విలువ (రూ): 2,39,49,826, ఇఎండి (రూ): 2,69,800**

**Sr. DEN/Co-ord/HYB**

**టెండర్ నం. 06- CON -25-26-Sr.DEE-M-HYB**
PUB/0408

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ DEE/M/HYB ఈ క్రింది టెండర్లకు E-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. ముగింపు తేదీ 13-05-2025, 15:00. బిడ్డర్లు తమ అసలు/సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు సంబంధించి మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు స్వీకరించబడిన అటువంటి మాన్యువల్ ఆఫర్‌లు ఏవైనా విస్మరించబడతాయి.

క్ర.సం. : 01 **పని వివరణ: పని పేరు: టెండర్ నం. 06- CON -25-26-Sr.DEE-M-HYB:** హైదరాబాద్ డివిజన్: ప్రతిపాదిత టైప్ %VI% క్వార్టర్ల నిర్మాణం (4. సంఖ్యలు) - బహుళ అంతస్తులు - విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు ఖర్చు** (రూ): **1,56,49,597/-** ఇఎండి (రూ): 2,28,300 **పూర్తిచేయు కాలం:** 12 నెలలు **ముగింపు తేదీ: 13-05-2025.**

వెబ్‌సైట్ వివరాలు: **www.ireps.gov.in**
టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం: **Sr.DEE/M/HYB** కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్**

**టెండర్ నం..Y/SG/36/2025-26/02 Dt.17.04.2025**
PUB/0409

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 19.05.2025 గంటల వరకు E - **ప్రొక్యూర్‌మెంట్** ద్వారా కింది పనులకు ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 **టెండర్ నం.:** Y/SG/36/2025-26/02 తేదీ.17.04.2025 **పని పేరు:** హైదరాబాద్ డివిజన్: (1) నిజామాబాద్ స్టేషన్‌లోని ARTలలో రిమోట్ సైట్ నుండి లైవ్ వీడియో స్ట్రీమింగ్ సెటప్ ఏర్పాటు &
(2) వే స్టేషన్ల సూపర్‌వైజర్ కార్యాలయాలలో రైల్‌నెట్ సౌకర్యాన్ని మెరుగుపర్చడం.
**సుమారు విలువ** (రూ): 27113163.11 **EMD** (రూ): 285600

**సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, హైదరాబాద్**

**A0512**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్
**www.ireps.gov.in** లేదా
**http://www.scr.indianrailways.gov.in** దర్శించండి

## లేడీ అఘోరీ వర్షిణిలను అదుపులోకి తీసుకోనీ చరుకుంతీసుకోవాలి



**వాంకిడి, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరికి చెందిన బీటెక్ చదువుతున్న వర్షిణి అనే అమ్మాయికి మాయమాటలు చెప్పి, మైకంలో దింపి పెళ్లి చేసుకున్న లేడీ అఘో రినీ, అమ్మాయి వర్షిణి అదుపులోకి తీసుకొని వారిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు శుక్రవారం స్థానిక జేత్వాన్ బుద్ధ విహార్‌లొ నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిపైంకూడ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు అన్నారు. అధ్యామికత పేరుతో దేవుడి పేరు చెప్పే అఘోరీలు ఇలా ఆడపిల్లలా జీవితాలతో అడుకొంటుంటే ప్రభుత్వాలు తకు ఎమిన్పట్ట నట్టు ఊరుకొంటుంటే సభ్య సమాజానికి ఏమి సందేశం ఇస్తున్నట్లు అని వారు ప్రశ్నించారు. సమాజంలో అలజడి సృష్టిస్తున్న ఇలాంటి వారిపై చెరిలాంటీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, ఎస్ఎస్‌డి బాధ్యులు దుర్గం సందీప్, బారతీయ బౌద్ధ మహా సభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, అంబెద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్, కార్యదర్శి ప్రతాప్, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు విలాస్, నాయకులు శివాజీ, చంద్రమని, జైపాల్, మహేష్, దుర్గం చింటూ, డిలాజి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు టీకాలు తప్పకుండా వేయించాలి



**మోమిన్ పేట్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట్ మండల పరిధిలో పశువులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ పశువులకు గాలి కుంటు టీకాలు తప్పకుండా వేయించాలని పశువుల డాక్టర్. తెలిపారు. పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించి పశువులకు భద్రత కల్పించాలని వారు మండల ప్రజలకు సూచించారు. శుక్రవారం నాడు మండల పరిధిలోని అమ్రాది కుర్దు గ్రామంలో పశువులకు గాలికుంటూ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ మహమూద్ ఓయస్ రత్నం పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**మానిటరింగ్ అధికారి శివాజీ**




**నిర్మల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో) :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి ఉంటుందని అకాడమిక్ మానిటరింగ్ అధికారి శివాజీ అన్నారు. శుక్రవారంనిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలో జరిగిన వార్డెన్ ఆడే బలరాం ఉద్యోగ విరమణ వీడ్కోలు సన్మానం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రతి ఉద్యోగి పదవి విరమణ పొందిన తరువాత వారు విధి నిర్వహణలో అందించిన సేవలు జీవిత కాలం గుర్తుండి పోతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎమ్మే గఫార్, ఎంఈఓ ప్రేమ్ సాగర్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాదవ్ వెంకట్రావు, ఎస్టియు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు బుఖ్య గోవింద నాయక్, పి ఈ టి సంఘం రాష్ట్ర నాయకులు ముఖ్య రమేష్ నాయక్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోల వసంత్, తదితరులు ఉన్నారు

## ఏం చదివి ఏం చేస్తార్రా ఈ పనైనా చేయండి అన్నట్లు ఉంది ఉపాధ్యాయుల తీరు





**వాంకిడి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విధ్యర్ధులను కూలీలుగా చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు మీడియా వెలుగులోకి వైరల్‌గా మారాయి. గతంలో ఇదే పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి గురై నిమ్స్‌లో చికిత్స పొందుతూ విద్యార్థిని శైలజ మృతి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన వివాదం తెలిసిందే ఇదిలావుండగా ఇప్పుడు మళ్లీ పాఠశాలలో విద్యార్థులు చదుకోవాల్సిన వయసులో చెత్తాచెదారం ను పారవేస్తూన్న దృశ్యాలు మీడియా కి చిక్కాయి. దీంతో ఉపాధ్యాయుల తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఇదొక్క పాఠశాలలోనే కాకుండా ప్రభుత్వ జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో సైతం ఉపాధ్యాయులు గుప్పుచప్పుడుగా విద్యార్థులతో పనులు చేయిస్తారని మండలంలో ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. విద్యార్థులకు చదువు చెప్పడం, వారిని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత. కానీ పాఠశాలల్లో, ఉపాధ్యా యులు విద్యార్థులతో పారిశుధ్య పనులు, కూలి పనులు, కింది స్థాయి పనులు చేయిస్తున్నట్లు తెలుస్తోందని ఇలాంటి చిత్రాలు చూసినప్పుడు గుండె తరుక్కు పోతుందని పిల్లల భవిష్యత్తు ఏమవుతుంధో నని తల్లిదండ్రులు వాపోతున్నారు. అసలే ఈరోజుల్లో చదువులు అంతంత మాత్రమే కనిపిస్తున్నాయని ఇంటికి వస్తే పిల్లలు టచ్ మొబైలలో గేమ్స్ ఆడుతున్నారని మందలిస్తే తిరిగి తల్లిదండ్రులను బెదిరిస్తున్నారని చెబుతున్నారు. ఇదిలావుండగా పాఠశాలకు పంపిస్తే కనీసం అక్కడ కూడా ఉపాధ్యాయులు చదువు, బుద్ధులు చెప్పడం వదిలేసి పనులు చేయిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ముప్పు పెడుతున్నరన్నారు. విద్యార్థులను కూలీలుగా వాడుకోవడం వారి భవిష్యత్తుకు, వారి మానసిక, శారీరక ఆరోగ్యానికి హానికరంగా ఉంటుందని. వారు చదువులకు సరైన సమయం కేటాయించలేరని, పనుల వల్ల వారు అలసటతో ఉంటారు. ఇక చదువు ఎక్కడ పడుతుందని. ఇలాంటి దృశ్యాలు వచ్చినప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన ధోరణిలో పడిపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తనిఖీ చేసి భాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్‌లో జాతీయ ఉత్తమ స్థానంలో నిలిచిన పెంబి గిరిజన బ్లాక్



**నిర్మల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో) :** ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లోని పెంబి బ్లాక్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, 3వ జోన్‌లో 2వ స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ఎబిపి) కింద పెంబి బ్లాక్ అక్టోబర్ నెల నుండి డిసెంబర్-2024 త్రైమాసికానికి మొత్తం 500 బ్లాక్ లలో ర్యాంకింగ్స్‌లో జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, 3వ జోన్ లో 2వ ర్యాంక్‌ను సాధించిందన్నారు. దీంతో పెంబి బ్లాక్ అభివృద్ధి కోసం 1 కోటి రూపాయల అవార్డును కూడా సాధించిందన్నారు. ఇది ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయం, సామాజిక అభివృద్ధి, ప్రాథమిక మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాలతో సహా, 40 రంగాల పనితీరు సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లు సాధ్యమైనట్లు తెలిపారు. జూలై 2024లో నిర్వహించిన సంపూర్ణనాత్ అభియాన్, పనితీరును మెరుగుపరచడంలో కూడా ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అధికారులు, పెంబి మండలం అధికారులు, ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రతినిధి నవీన్ ల కృషి, ప్రజల సహకారంతో ఈ అద్భుతమైన విజయం దక్కిందని కలెక్టర్ అభినందనలు తెలిపారు. పెంబి మండలానికి జాతి య స్థాయిలో గుర్తింపు రావడం పట్ల మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎన్ని కుట్రలు చేసిన న్యాయమే గెలిచింది

- హరే కృష్ణ బలరామ మందిరం నిర్మాణం చేసి తీరతాం.
- వెల్లడించిన సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ & శ్రీ కృష్ణ బలరాం టౌన్ షిప్ నిర్వాహకులు





**ప్రజాజ్యోతి ఏప్రిల్ 18(చెన్నూర్) :** సుమారుగా 2 నెలల క్రితం భీమారం మండల కేంద్రంలో నిర్మాణం చేపడుతున్న హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణాన్ని అడ్డుకునే లక్ష్యంగా భీమారం పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన కేసును చెన్నూరు కోర్టు విచారణ అనంతరం కొట్టివేసినట్లు సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ & శ్రీ కృష్ణ బలరాం టౌన్ షిప్ నిర్వాహకులు ప్రకటించారు. హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణమే లక్ష్యంగా చేసుకొని జడ్జి గారి తోటలో తాము ఏర్పాటు చేయనున్న 85 ఎకరాల వెంచర్లో 5 ఎకరాల స్థలంలో ఆలయ నిర్మాణం చేపడుతున్నామని, రాష్ట్రంలో ఎక్కడా కానరాని విధంగా అద్భుతమైన ఆలయ నిర్మాణం చేసి తీరతామని వారు తెలిపారు. ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడం కోసమే కొంతమంది తమ వెంచరు పై తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ, తమ కస్టమర్లకు న్యాయమైన ఫ్లాట్ల అమ్మకాలు చేయాలనే మా సంకల్పమే నేడు తమను నిలబెట్టిందని వారు హర్షం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా తమపై అసత్య ఆరోపణలు ఎదురైనప్పటికీ మా పైన మా కస్టమర్లు, ఏజెంట్లు నమ్మకం కోల్పోలేదని, వారి నమ్మకమే తమకు బలాన్ని ఇచ్చి నేడు మమ్మల్ని విజయం దిశగా నడిపించి, ఆలయ నిర్మాణం చేపట్టడానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చేశాయని వెంచర్ నిర్వాహకులు పేర్కొన్నారు. కొద్ది రోజుల్లోనే ఆలయ నిర్మాణాన్ని అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో పూర్తి చేస్తామని అలాగే డి.టి.సి.పి అనుమతులతో వెంచర్ యొక్క అభివృద్ధి పనులు చేస్తామని తెలుపుతూ అంతవరకూ ఆలయ నిర్మాణంపై వస్తున్న అపోహలు వీడి హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణానికి తమకు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకై కబడ్డీ టోర్నమెంట్

- పోలీసుల వినూత్న కార్యక్రమం
- ఈనెల 25 నుంచి కబడ్డీ టోర్నమెంట్





**బెల్లంపల్లి, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి) :** సమాజంలో డ్రగ్స్ శాశ్వతంగా నిర్మూలించేందుకు తాండూర్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు . రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యువత డ్రగ్స్ వైపు దృష్టి సారించకుండా ఉండేందుకు , డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా పోలీసులు నడుం బిగించారు . తాండూర్ సీఐ కుమారస్వామి నేతృత్వంలో తాండూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో బెల్లంపల్లి సబ్ డివిజనల్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు . శుక్రవారం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాండూర్ సీఐ కుమారస్వామి వివరాలు వెల్లడించారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి మండలానికి రెండు టీము లు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చున్నారు. మొత్తం 20 టీములు పాల్గొనే ఈ టోర్నమెంట్ ను ఈనెల 25న రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ప్రారంభించనున్నారన్నారు. యువత చైతన్యవంతులైతేనే డ్రగ్స్‌ను సమాజం నుంచి ప్రాలద్రోలవచ్చున్నారు. ఈ కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొని కార్యక్రమాన్ని, పోలీసుల అనుకున్న లక్ష్యం నెరవేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్, మాదారం, కన్నెపల్లి ఎస్ఐలు కిరణ్ కుమార్, సౌజన్య, గంగారాములు పాల్గొన్నారు.

# చరిత్రకు సజీవ సాక్ష్యాలు

- 10 నుండి 50 వేల సంవత్సరాల క్రితం ఆనవాళ్లుగా గుర్తింపు
- ఆదిమా మానవుల ఆయుధ గారం ఆనవాళ్లు లభ్యం
- మైక్రోలితిక్స్ సూక్ష్మ రాతి రాళ్లు కొంకన్న గుట్ట ప్రాంతంలో
- చరిత్ర పరిశోధకులకు ఈ ప్రాంతంలో విలువైన సమాచారం
- పొచ్చెర వాగు ప్రాంతంలోనూ లక్షల ఏళ్లనాటి ఆనవాళ్లు
- ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వాళ్లు దృష్టి సారించాలి
- గత కాలపు ఆదిమ చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లను కాపాడుకుందాం
- ఒకవైపు విధి నిర్వహణ మరోవైపు చరిత్ర ఆనవాళ్లను వెలికితీత
- ఈ బోథ్ ప్రాంతనికి కొన్ని లక్షల సంవత్సరాల చరిత్ర ఉన్నట్లుగా తెలుస్తుంది
- బోథ్ అటవీ క్షేత్ర అధికారి టి ప్రణయ్



**బోథ్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామ సమీపంలోని తూర్పు దిక్కున గల కొంకన్న గుట్ట ప్రాంతం ఈ అటవీ ప్రాంతంలో గురువారం బోథ్ ఎఫ్ఆర్ఓ తన బృందంతో కలిసి అడవిని పరిశీలించే క్రమంలో చరిత్రకు సంబంధించిన పలు ఆనవాళ్లు లభ్యమైనట్లుగా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ ప్రణయ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో లక్షల సంవత్సరాల క్రితం నుండి ఆదిమ మానవుడి అలజడి నివసించిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అలాగే కొంకన్న గుట్ట మధ్యలో సూక్ష్మ రాతి మధ్య రాతియుగ కాలంకు చెందినవిగా కావచ్చు అని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అవి దాదాపుగా మొనదేలిన అత్యంత చురుకైన చాకు లాంటి రాళ్లు అనేకంగా ఉన్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పోచ్చర జలపాతం చుట్టుపక్కల సైతం లక్షల ఏళ్ల నాటి ఆదిమ కాలసమాజం వాళ్లు వాడి ఉండవచ్చని నేటికీ భద్రంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇటువంటి ఆనవాళ్ళతో చరిత్ర పరిశోధకులకు ఎంతగానో సమాచారం ఉపయోగపడుతుందని చెప్పారు. వీటివల్ల పాఠశాలలో చదివే విద్యార్థులకు పరిశీలన నిమిత్తం చరిత్ర పాఠ్యాంశాల్లో భాగంగా ఆ ప్రాంతాలకు తీసుకు వెళ్లడం మూలంగా అప్పటి సమాజం గురించి కొంతవరకు చరిత్ర పట్ల అవగాహన జీవన విధానం బోధపడుతుందని పేర్కొన్నారు. ఏదేమైనా గత కాలపు చరిత్రను కాపాడుకొని పదిలంగా భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలోని ఆనవాళు ఏ కాలానికి సంబంధించినవి అనే విషయం ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ పురాతత్వ శాఖ వాళ్లు చొరవ తీసుకొని పరిశోధన చేయాలని కోరారు. ముఖ్యంగా చరిత్ర పట్ల ఉచ్చుకత ఉన్న ప్రతి వ్యక్తి పరిశీలించవచ్చని తెలిపారు.

### ఇండియా గూగుల్ మేనేజర్‌ని ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సత్రం ఇన్చార్జ్ సంతోష్



**బాసర ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శుక్రవారం ఇండియా గూగుల్ మేనేజర్ శ్రీ చైతన్య మహిష్కర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు వీరు అనంతరం ఆర్యవైశ్య అన్నదాన సత్రాన్ని సందర్శించారు వీరికి ఆర్యవైశ్య సత్రం ఇన్చార్జి గాదేవార్ సంతోష్ మరియు గణేష్ ఘనంగా శాలువా కప్పి సన్మానించి భగవద్గీత పుస్తకాన్ని అందించారు. వీరి వెంట సంతోష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పలు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్



**నిర్మల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో) :** ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డుతో పాటు సత్తెనపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం కడెం దస్తురాబాద్ మండలాల్లో సైతం కొనుగోలు కేంద్రాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రైతులందరూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ... రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న, వైస్ చైర్మన్ మాజీదు మాజీ మున్సిపల్ ఛైర్మన్, రాజు రా సత్యం పిఎసిఎస్ చైర్మన్లు సత్యం రెడ్డి శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్మల్ జిల్లాలో ఇన్చార్జి మంత్రి సీతక్క పర్యటన

**- పలు సమావేశాలు అభివృద్ధి కార్యక్రమ ప్రారంభోత్సవాలు**



**నిర్మల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి ధనసరి అనసూయ సీతక్క ఏప్రిల్ 19న నిర్మల్ జిల్లాలోని పలు సమావేశాలు అభివృద్ధి కార్యక్రమా ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు సీతక్క కార్యాలయం ద్వారా వెలబడిన ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు కార్యక్రమాల వివరాలను నిర్మల్ కలెక్టకు అందజేశారు మంత్రి సీతక్క పర్యటనలో భాగంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని నిర్మల్ ఎస్పీ తెలంగాణ సర్కార్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు 19న నిర్మల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఖానాపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల ఇందిరమ్మ మోడల్ ఇంటిని ప్రారంభిస్తున్నట్లు అలాగే భూభారతి రైతు సదస్సు కార్యాలయం ఆవరణలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడ శ్రీహరి రావు మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి పార్టీ తాజా మాజి ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొననున్నారు

## బాధిత కుటుంబానికీ పర్మార్ష

**- ఎంఎల్ఏ బొజ్జుపటేల్ 10 వేల సహాయం అందజేత**



**నిర్మల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో) :** ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనికి చెందిన కిషోర్ సింగ్ కూలీ పని చేసుకుంటూ జీవనాన్నీ కొనసాగిస్తున్నారు. అయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్నా, విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనవంతుగా 10వేల రూపాయల ఆర్థిక తొ పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇక్కడ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ భూమన్న మజీద్ మాజీ మున్సిపల్ చెర్మన్ రాజూరా సత్యం జన్నారపు శంకర్ కావాలి సంతోష్ మండల పార్టీ అధ్యక్షులు దయానంద్ నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే ఊరుకునేది లేదు

**- జిల్లాలో కల్తీ విత్తనాల విక్రయాలపై ఉక్కు పాదం**

**- జిల్లాలో 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు**

**- అమాయక రైతులను మోసం చేస్తే వారికి కఠిన చర్యలు తప్పవు**



**కాగజ్ నగర్ రూరల్: ఏప్రిల్18 (ప్రజాజ్యోతి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు కాగజ్ నగర్ లోని వివిధ ట్రాన్స్పోర్ట్ వాహనాల ద్వారా జిల్లాలోని వివిధ మండలాల్లో నకిలీ పత్తి విత్తనాల సరఫరా జరుగుతుంది అన్న పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు కాగజ్ నగర్ మండలంలోని అందవెల్లి గ్రామంలో 100 కిలోల ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగింది. టాస్క్ ఫోర్స్ సీఐ రాణ ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్ నగర్ మండలం లోని అందవల్లి, బోడపల్లి గ్రామాలను అడ్డలుగా చేసుకొని నకిలీ బీటీ 3 పత్తి విత్తనాలు జిల్లాలలోని వివిధ గ్రామాలకు కాగజ్ నగర్ మీదుగా సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయి అన్న సమాచారం మేరకు కాగజ్ నగర్ మండలం అందవెల్లి గ్రామానికి చెందిన మహేందర్ గ్రామం అందవేల్లి, ఇంట్లో తనిఖీ చేయగా 100 కేజీల నకిలీ బీటీ పత్తి విత్తనాలను రెండు గన్ని సంచిలో ఉన్నవాటిని స్వాధీనం చేసుకొని అతనిని విచారించగా నేను మంచిర్యాల జిల్లా బిమిని మండలంలోని పెద్దపేట్ గ్రామంలో నివాసం ఉండే %రీది%.సల్మాన్ %రీ/ళి% అంకుశ్ వద్ద నుండి తీసుకొని అందవెల్లీ, బోడపల్లి , ఇట్యాల ఇంకా రెబ్బేన లోని వివిధ గ్రామాల్లో పంపిణీ చేయడం కోసం తీసుకున్నాను అని తెల్పడం జరిగింది. కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈస్ గాం పోలీస్ స్టేషన్లో అప్పగించి కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ %ప్రు।% తెలిపారు. వారి వద్ద నుండి 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలు వాటి విలువ దాదాపుగా మూడు లక్షల యాభై వేల రూపాయలు (రూ. 3,50,000) ఉంటుందని వాటిని సీజ్ చేసి ఈస్ గాం పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ రాణ ప్రతాప్ తెలిపారు. అమాయక రైతులను మోసం చేసే వారిని, జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం అని సీఐ హెచ్చరించారు. ఈ టాస్క్‌లో టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్స్ వీ.మధు, పీ.రమేష్, మరియు స్పెషల్ పార్టి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,
# పౌర సంబంధాల శాఖ మంత్రి గద్వాలకు రాక



**గద్వాల ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** శనివారము 19వ తేదీ ఉదయం 9.00 గంటలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా,దరూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 అవగాహన సదస్సులో పాల్గొనేందుకు విచ్చేయుచున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 8:05 గంటలకు బేగంపేట,హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో బయలుదేరి 8:50 గంటలకు గద్వాల ఐడిఓసి పి జె పి క్యాంపు వద్దగల హెలిప్యాడ్ కు చేరుకుంటారని తెలిపారు. అధికారులతో కలిసిన అనంతరం,రోడ్డు మార్గాన అక్కడి నుండి బయలుదేరి ఉదయం 9:15 గంటలకు ధరూర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమం ముగిసిన అనంతరం 11:00 గంటలకు బయలుదేరి నాగర్ కర్నూల్ జిల్లాకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.

## డాక్టర్ బీఆర్అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ - ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ రాక



**గద్వాల ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** కే.టి దొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 27వ,తేదీన ఆదివారం పాగుంట గ్రామానికి విచ్చేస్తున్నట్లు జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ తెలిపారు.కావున జిల్లాలోని ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాల నాయకులు మందకృష్ణ మాదిగ అభిమానులు అట్టి కార్యక్రమంలో పాల్గొని భారీత్తున విజయవంతం చేయాలని కోరుతున్నారు.డా. బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఎం ఆర్ పి ఎస్ నాయకులు,గ్రామ ప్రజలు సమక్షంలో విడుదల చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఎం ఈ ఎఫ్ నాయకులు డ్యామ్ వెంకటన్న,ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు అడ్డాకుల మోషన్న,కన్నా,జిల్లా కో-కన్వీనర్ బండారి దేవిడ్, కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య,సీనియర్ నాయకులుకర్ణప్ప,ఎం ల్యే రంగస్వామి పాగుంట అధ్యక్షులు డి ఆంజనేయులు, నర్సింలు, వెంకటప్ప, గోపాల్, గోవిందు, గిరెప, రాజు, నారాయణ, దాదాపీర్, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మట్టి తవ్వకాలు

- బండ రాళ్ల తొలగింపు ప్రక్రియ
- సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతున్నా సహాయక చర్యలు
- ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి





**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** శుక్రవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లోపల కొనసాగుతున్న మట్టి తవ్వకాల సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి .శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రమాద ప్రదేశంలో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సొరంగ ప్రమాద ప్రదేశంలో నీ డీ టూ ప్రాంతంలో పెద్ద పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ, మట్టి తవ్వకాలు కొనసాగిస్తూ కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టిని టన్నెల్ బయటకు తరలించే ప్రక్రియ నిర్విరామంగా కొనసాగుతుందని, టిబిఎం స్టీల్ భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్లతో కత్తిరిస్తూ, స్టీల్ భాగాలను లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు, డి వాటరింగ్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. సహాయక బృందాల ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సహాయక సిబ్బంది సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారని, వారికి అవసరమైన సహాయక సామాగ్రిని, వసతులను, పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో సహాయక బృందాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లను ప్రారంభించిన ఢిల్లీ

వరల్డ్ స్కూల్‌లో పట్టించుకోని గద్వాల విద్యాశాఖ అధికారులు

- ఒక్కొక్క విద్యార్థినుండి అడ్మిషన్ కి 20 వేల రూపాయలు వసూల్
- ఒక్కొక్క విద్యార్థి నుండి లక్ష నుంచి లక్ష యాభై వేలు స్కూల్ పీజ్
- బస్సు ఫీజ్ 3 కిలోమీటర్లకు పదివేల రూపాయలు
- పివైఎల్ ప్రగతిశీల యువజన సంగం జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య




**గద్వాల (ప్రజా జ్యోతి)ఏప్రిల్ 18:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం వీరాపురం గ్రామ గద్వాల నుండి కర్నూల్ హైవే సమీపంలో ఉన్నటువంటి ఢిల్లీ పబ్లిక్ వరల్డ్ స్కూల్ లో ముందస్తుగానే అడ్మిషన్లను ప్రారంభించి ఒక్కొక్క విద్యార్థి నుండి రిజిస్ట్రేషన్ పేరు మీద 20 వేల రూపాయలు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యం బస్ ఫీజు ఒక్క విద్యార్థికి 3 కిలోమీటర్ల దూరంకి 10 వేల నుంచి 12 వేల రూపాయలు వసూలు చేస్తున్నరు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో,పివైఎల్ జిల్లా అధ్యక్షుడు.బీరెల్లి దానయ్య మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 2025 - 2026 నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్నరు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటూ ఒక్కొక్క విద్యార్థి నుంచి లక్ష రూపాయల నుంచి 1,50,000 వరకు స్కూల్ ఫీజులను వసూలు చేస్తున్నటువంటి ఢిల్లీ వరల్డ్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, ఈవినింగ్ స్నాక్స్,అంటూ వేలకువేలరూపాయలు తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్న యాజమాన్యం అని అన్నారు.అలాగే జిల్లా కేంద్రంలో మండల కేంద్రంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం చేసుకుంటున్నా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి.జమ్మిచెడు కార్తిక్,కోళ్ల అంజి, రామకృష్ణ,పౌల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఘనంగా గుడ్ ఫ్రైడే

- గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను వివరించిన క్రైస్తవ పెద్దలు
- భక్తి పారవశ్యం మధ్య అలరించిన పాటలు





**నాగర్ కర్నూల్,(టౌన్) ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సెంటినరీ ఎంబి చర్చ్ లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎం.బి.చర్చిలో పాటలను స్తుతించి,ఆరాధించి దేవుని మహిమను వివరించారు.అనంతరం ప్రభువైన ఏసుక్రీస్తు సిలువ వేయబడ్డ సమయంలో పలికిన ఏడు మాటలను ఎంబి చర్చ్ పెద్దలు ఒక్కో మాటను ఒక్కొక్కరు వివరించారు.మొదటి మాట గురించి హుల్దా శ్రవణ్ విపులీకరించి చెప్తూ తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగుదురు గనుక వీరిని క్షమించుము అనే సూక్తి గురించి వివరించారు. బైబిల్ లోని లూకా 23:43 వాక్యాన్ని రెండవ మాటగా బుచ్చయ్య వివరిస్తూ నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందని నిశ్చయంగా నీతో చెప్తున్నాను అనే సూక్తిని వివరించారు.బైబిల్ లోని 19:26,27 వాక్యాన్ని మూడో మాటను విజయ్ కుమార్ వివరిస్తూ అమ్మ ఇదిగో నీ కుమారుడు యోహాను అనే సూక్తి గురించి వివరించారు.బైబిల్ లోని మత్తయి 27:46 వాక్యాన్ని నాలుగవ మాటను బి.యన్.సంపత్ కుమార్ వివరించారు.బైబిల్ లోని యోహాను 19:28వాక్యాన్ని ఐదవ మాటను పాస్టర్ %ఎ.రా%. భాస్కర్ వివరించారు.బైబిల్ లోని యోహాను 19:30 వాక్యాన్ని ఆరో మాటను గురించి ప్రవీణ్ వివరించారు.బైబిల్లోని లూకా 23:46 వాక్యాన్ని ఏడవ మాటను సునీత వివరిస్తూ నా దేవా నా చేయి ఎందుకు విడిచితివి దప్పి గొనుచున్నాను అనే సూక్తి గురించి వివరించారు.అనంతరం తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను అనే సూక్తులను పెద్దలు వివరించారు.అనంతరం ఎం బి చర్చి చైర్మన్ పి.సంపత్ కుమార్ అందరికీ శుభ శుక్రవారపు శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రార్థనలో సుమారు 300 మంది క్రైస్తవులు హాజరయ్యారు.

## ఈనెల 25న పురుషులకు వ్యాసెక్టమి ఆపరేషన్ శిబిరం

- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** ఈ నెల 25న శుక్రవారం ఉదయం 11గంటలకు పురుషులకు ఎలాంటి కుట్టు కోత లేకుండా %చీూ% (నో స్కాల్పెల్ వాసెక్టమి)వ్యాసెక్టమి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రత్యేక చికిత్స శిబిరాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆపరేషన్ కు ఆసక్తిగల మగవారు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ,సెల్ నెంబర్ తో హాజరుకావాలని వారికి ఎలాంటి కుట్టు కోత లేకుండా,సుశిక్షితులైన ప్రత్యేక వైద్య నిపుణులచే %చీూ% ఉచిత ఆపరేషన్ ను కేవలం 2 నుండి 5 ని.లలో చేసి,ఉచితంగా మందులు ఇచ్చి పంపనున్నట్లు డాక్టర్.రఘు తెలిపారు.మరిన్ని వివరాలకు ఆరోగ్య కార్యకర్త హెల్ప్ డెస్క్ ఇన్చార్జి టి.యాదగిరి,సెల్ నెంబర్ 9014932408 నెంబర్లో సంప్రదించాలన్నారు.

## కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 18(ప్రజా జ్యోత)** నాగర్ కర్నూల్ జిల్లా కన్స్ట్రక్షన్ వర్కర్స్ నూతన కమిటీని శుక్రవారం సి ఐ టీ యు కార్యాలయంలో ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా మారేడు శివశంకర్,జిల్లా అధ్యక్షుడు చిన్నపాగ శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాంగట్ల వెంకట్ స్వామి ఉపాధ్యక్షులుగా డొక్క లక్ష్మయ్య, దేశముని లింగం,సహాయ కార్యదర్శిలుగా సిద్దేష్ విజయ్, కల్వకోల్ కృష్ణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గడ్డం బాలస్వామిలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చిన్నపాగశ్రీనివాసులు,దాంగట్ల వెంకట్ స్వామి మాట్లాడు తూ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వానికి సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకత్వం మాపై నమ్మకం ఉంచి మాకు అప్పజెప్పిన బాధ్యతలను బాధ్యతగా పూర్తి చేస్తామన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల హక్కులకై పోరాటాలు చేస్తామని భవన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను అమలు చేపించే విధంగా పోరాటాలు చేస్తామని,కార్మికులను ఏకం చేసి జిల్లా వ్యాప్తంగా విస్తరించిస్తామని తెలిపారు.

## భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్





**గద్వాల ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** దరూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించే భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు విచ్చేయుచున్న రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఏర్పాట్లను పరిశీలించారు.ధరూర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభ ఏర్పాట్లను పరిశీలించి కలెక్టర్ మాట్లాడుతూ,సభకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సజావుగా చేపట్టాలని,త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు.టెంటు,మైక్ ఏర్పాట్లతో పాటు మీడియా ప్రతినిధులకు ప్రత్యేకంగా గ్యాలరి ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు.సభ వద్ద అంతరాయం కలగకుండా ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలన్నరు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లను విజయవంతంగా చేపట్టాలని సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డీవో శ్రీనివాసరావు,తహసిల్దార్ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ప్రత్యేక వైద్య శిభిరం: డాక్టర్ షాబాజ్ మాలిక్

ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం 18 నుండి 22 వరకు రక్త హీనత పౌష్టికాహారం పై చిన్నపిల్లలు,గర్భిణీ స్త్రీ లకు,ప్రత్యేక శిబిరాలు నిర్వహించుడం జరిగిందని నాగర్ కర్నూల్ యునాని వైద్యాధికారి డా.శభాజ్ మాలిక్ తెలిపారు.శుక్రవారం నాగర్ కర్నూల్ ఏరియా ఆస్పత్రిలో గర్భిణలకు వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ మురళి కృష్ణ గౌడ్,యోగా మహిళా కార్యకర్త అంజలి,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు నాగర్ కర్నూల్ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నత అధికారులు



**నాగర్ కర్నూలు ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి ప్రతినిధి)** భ ూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సుకు నేడు హాజరుకానున్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఉదయం 11:30 గంటలకి హెలిప్యాడ్ ద్వారా గగ్గలపల్లి విలేజ్ కు చేరుకొని, అక్కడి నుంచి బై రోడ్ తేజ కన్వెన్షన్ కి నేరుగా చేరుకొని నూతన రెవెన్యూ చట్టం భూభారతి పై అవగాహన సదస్సులో హాజరవుతారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రకటన ద్వారా తెలిపారు. పర్యటనలో భాగంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా ఉన్నత అధికారులు పేర్కొన్నారు . భూభారతి అవగాహన సదస్సు అనంతరం రెండు గంటలకు గగ్గలపల్లి నుంచి బయలుదేరి బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుండి మినిస్టర్ రెసిడెన్సి హిమాయత్ సాగర్కి చేరుకోనున్నారు.

## బాధితురాలుకి రక్షణ కల్పించిన సఖి పోలీస్ సిబ్బంది



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి)** తెల్కపల్లి మండలంలో ఒక మహిళను ప్రేమ వివాహం చేసుకొని ఆమె భర్త మరియు అతని కుటుంబ సభ్యులు కొడుతుంటే బాటసారులు చూసి మహిళ హెల్ప్ లైన్ 181కు సమాచారం ఇవ్వగ సఖి కేంద్ర సిబ్బంది మరియు తెల్కపల్లి పోలీస్ కలిసి రెస్క్యూ చేసి ఆమెను రక్షించి సఖి కేంద్రానికి నాగర్కర్నూల్ తీసుకువచ్చి సఖీ కేంద్రం లో మహిళకు వసతి కల్పించారు.అనంతరం కుటుంబ సభ్యులని పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యని పరిష్కారం అయ్యేలా దిశగా చర్యలు తీసుకున్నారు.

## శ్రీరంగాపూర్ మండలాన్ని అభివృద్ధి చేయండి

- డిగ్రీ కళాశాల, 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి
- రంగనాయక స్వామి ఆలయానికి పర్యాటక శోభ కల్పించండి
- రాష్ట్ర ప్రభుత్వానికి రాచాల విజ్ఞప్తి





**వనపర్తి , ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి ):** అభివృద్ధికి నోచుకోని శ్రీరంగాపూర్ మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజలు ఉప్పెనలా తరలివచ్చారు.ఉదయం మండల కేంద్రానికి చేరుకున్న రాచాలకు నాయకులు డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు.పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే,అంబేద్కర్, భగీరథ,వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, స్థానిక ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ గ్రామంలోని అన్ని వార్డులలో నడక సాగించి రంగనాయక స్వామి ఆలయంలో ముగించారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ మండల కార్యాలయాలు లేక ప్రజలు, ఉద్యో గులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వాటిని నిర్మించాలన్నారు.మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు.రంగ సముద్రం కట్ట కింద నివాసం ఉంటున్న ప్రజలు వర్షాకాలం భయంతో జీవిస్తున్నారని, ఊట నీరు ఇండ్లలోకి రావటంతో ఇండ్లు మెత్తబడి కూలిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి మరోచోట పునరావాసం కల్పించి ఆదుకోవాలని కోరారు.మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని లేనిపక్షంలో కనీసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

**వందల ఏళ్ల చరిత్ర..**

సంస్థానాదీశుల కాలంనాటి ఆలయాలకు పర్యాటక శోభ ప్రతిపాదనలకే పరిమితమవుతోందన్నారు.స్థానిక ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం అభివృద్ధి, టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించి, ఈప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అద్యక్షులు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు పాండురంగ యాదవ్, వివి గౌడ్, రాఘవేందర్, మహీందర్ నాయుడు, దేవర శివ, గుంటి రవి,రాజేష్,రవినాయుడు,బీసన్న,సుమన్,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

9, 09

భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

**మరిపెడ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ సి ఎం చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి నుండి





మొదలుకొని కార్గిల్ స్థూపం వరకు సిలువతో ప్రదర్శన నిర్వహించారు. ఏసుక్రీస్తును సిలువ వేసిన దినము ప్రపంచ చరిత్రలోనే అతి ప్రాముఖ్యమైన దినంగా గుడ్ ఫ్రైడే గా వేడుకలు నిర్వహించడం జరుగుతుంది.నేడు ప్రతి క్రైస్తవుడు మానవుడు క్రీస్తును పోలి ఆయన చూపించిన మార్గంలో ప్రయాణించాలి పాపక్షమాపణ ప్రేమ సోదర భావం ఐక్యతలు జీవించాలని క్రైస్తవ మత ప్రబోధలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సురేష్, సిస్టర్స్ ప్రిన్సిపల్ డీనా మదర్, షీనా, సిస్టర్స్, సంఘ పెద్దలు బొడ్డు ఆనందరావు, జిల్లపల్లి రాజు,మెరుగు సంజీవ, సల్వాది,పాండు,బెన్నీ థామస్,భాస్కర్ రెడ్డి, బాలు,జిల్లా పల్లి రంజిత్,చందు, ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.

## బండారి అశోకుని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో శుక్రవారం బండారి అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, చిన్నా ల ఉప్పలయ్య, చందు రాము మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన



**బయ్యారం:ఏప్రిల్. 18 ప్రజా జ్యోతి :** వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ముస్లింలు,మైనారిటీ సంఘాలు శుక్రవారం శాంతియుత నిరసనలు తెలిపాయి. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు. ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించి సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించింది, దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే "తిరోగమన చర్య"గా పేర్కొంది. ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని వారు ఆరోపించారు. సవరించిన వక్ఫ్ చట్టంలోని అతిపెద్ద నిబంధన ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో, చేర్చడంపై ప్రధానంగా ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ చర్య వలన ముస్లింలు తమ మతాన్ని ఆచరించే స్వేచ్ఛను దెబ్బతీస్తుందని వారు ఆరోపిస్తున్నారు ఇదే విషయం సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని వారు విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ షరీఫ్, షేక్ బాబా, షేక్ ఖాసిం పీరా, షేక్. జిలాని, షేక్ యాకుబ్ పాషా(మటన్), షేక్ యాకుబ్ పాషా(యల్.ఐ.సి), షబ్బీరుద్దీన్, మహమ్మద్ గౌస్, షేక్ బడా సయ్యద్, మహమ్మద్ సలీం, షేక్ లతీఫ్, సయ్యద్ మౌలా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన తాజా మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ కుమార్తె శ్రీ కల్పన – ప్ర ప్రసాద్ వివాహం కిష్టపురం క్రాస్ రోడ్డు వి.ఆర్ గార్డెన్స్ లో జరుగగా ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు.రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు , ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మునావతి నరసింహ నాయక్, కుందూరు రామచంద్రారెడ్డి, అనిమిరెడ్డి, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన డా. హరి రమాదేవి



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఎర్రవెల్లి లోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య మహిళా నేతల సమావేశంలో డా. హరి రమాదేవి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి ఏప్రిల్ 27న వరంగల్లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్ల గురించి మరియు మహిళా రిజర్వేషన్ల అమలు సందర్భంగా మహిళ నాయకురాళ్లకు కేసీఆర్ మార్గనిర్దేశం చేశారు.

# "జై బాపు..జై భీమ్..జై సంవిధాన్"..నినాదాలతో మారుమోగిన తిమ్మాపురం

• ప్రజాస్వామ్య రక్షణే జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ లక్ష్యం..!
• రాజ్యంగా పరిరక్షణ అందరి బాధ్యత • మండల ఇంచార్జి యాకుబ్ అధ్యక్షులు మాధవరెడ్డి







**సంగెం, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాదవరెడ్డి ఇంచార్జి మాసాని యాకుబ్ అన్నారు.మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దబ్బేట సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రగా బస్టాండ్ నుండి గ్రామ పంచాయతీ వరకు పాదయాత్రగా చేరుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని,అంబేద్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి,నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్ గౌడ్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపల్లి రమేష్,మడత కేశవులు,మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా,బిసి సెల్ అధ్యక్షులు గోపతి రవి యాదవ్,మాజీ సర్పంచులు మాదినేని రాంరెడ్డి,బొల్లబోయిన కిషోర్ యాదవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దబ్బేట రాజు,కొలకనూరి యాకయ్య,యూత్ గ్రామ అధ్యక్షులు ఉడుత అనిల్ యాదవ్,నాయకులు పోశాల ప్రభాకర్,మాదినేని హరిశంకర్,కాగితాల ధర్మయ్య,వెంకట్రాజం,సాయిలు,మహిళా సంఘం సభ్యులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా గ్రామా గ్రామాల నుండి కదలి రావాలి

వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు





**చెన్నారావుపేట ఏప్రిల్18 (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బాల్నే వెంకన్న మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కొత్త ఉత్సాహంతో బయలుదేరాలని పిలుపునిచ్చారు విజయవంతానికి గురించి దశా నిర్ధేశం చేశారు. పండుగ వాతావరణంలో జరుగుతున్న ఈ సభ తెలంగాణ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబోతోందని చెప్పారు అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని అన్నారు, బీఆర్ఎస్‌ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని పేర్కొన్నారు. అడగని పథ కాలు సైతం ఆచరణలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. వరంగల్ సభకు వాహనాల ఏర్పాటు, సదుపాయాల సమీక్షించారు. అనంతరం ఉమ్మడి పాపయ్యపేట, (ధర్మ తండ), అమ్మ తండ)బోజ్యేరు, (పుల్లయ్యపోడుతండ) ఎల్లయ్యగడెం, చెరువుకొమ్ము తండ, 16 చింతల్ తండ, బోడ మాణిక్యం తండ, గ్రామ గ్రామాలు నుండి కార్యకర్తలు,ముఖ్య నాయకులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ జక్కా అశోక్ మండల సీనియర్ నాయకులు బోడ బద్దు నాయక్ మండల యూత్ ఇంచార్జి కంది కృష్ణ చైతన్య .మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**చెన్నారావుపేట ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి) :** రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు, చెన్నారావుపేట మండలంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు తల్లి తెలంగాణ బొమ్మ దగ్గర పాలాభిషేకం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ చెన్నారావుపేట మండల అధ్యక్షురాలు, పైస రజిత అధ్యక్షతన, ముఖ్య అతిథులుగా విచ్చేసిన, ఎమ్మార్పీఎస్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆకులపల్లి ఉప్పలయ్య, మాట్లాడుతూ' ఏబిసిడి వర్గీకరణ పార్లమెంట్లో ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది, ఎమ్మార్పీఎస్ రాష్ట్రం తరపున తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు, రాజకీయ నిబద్ధతకు నిదర్శనమైన వ్యక్తి, మంత్రి పదవీకి అరతలో ప్రథముడైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవీ ఇచ్చి గౌరవించాలని తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా వున్న మంత్రి పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకునికి మొదటగా ప్రాధాన్యత మాధవ రెడ్డికి నివ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం దొంతి మాధవరెడ్డి 40 ఏళ్లుగా చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించి మంత్రి పదవీని కట్టబెట్టాలన్నారు. నర్సంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి, సొసైటీ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడిన సీనియర్ నాయకుడిని హైకమాండ్ గుర్తించాలన్నారు, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ లను కోరారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న, దుగ్గొండి మండల అధికార ప్రతినిధి నల్ల బాబు, జంగిలి సమ్మక్క, ఆకుల పెల్లి లలిత, బొమ్మ కంటి శ్యామల, వసంత, తదితరులు పాల్గొనడం జరిగింది.



# సమాజ నిర్మానంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

• వార్తలతో పాటుగా ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి
• సీనియర్ జర్నలిస్టు లచ్చన్నను పరామర్శించిన విప్,ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్



**మరిపెడ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని,ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా ఉన్న జర్నలిస్టులు వార్తా సేకరణలతో పాటుగా ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్ అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చయ్యను శుక్రవారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకుని విచార వ్యక్తం చేశారు. స్వతహాగా వైద్యుడు కావడంతో రిపోర్ట్స్ చూసి విశ్రాంతి తీసుకోవాల్సిందిగా సూచించారు. జర్నలిస్టులు సమాచార సేకరణతో పాటుగా విధిగా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని,లచ్చయ్య త్వరగా కోలుకొని తిరిగి ప్రజలకు వారి వార్త సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు లచ్చయ్యకు అందించారు. ఆయన వెంట మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,మండల నాయకులు గండి రమేష్,మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా,ప్రధాన కార్యదర్శి రాంపల్లి వీరాంజి,ప్రెస్ క్లబ్ సభ్యుడు బోడపట్ల వెంకన్న,కాంగ్రెస్ యువ నాయకులు శ్రీను,జాటోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి బస్టాండ్లో ప్రయాణికుల సౌకర్యం కోసం బెంచీలను బహుకరించిన ఎస్సార్.అర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యం కోసం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంచిలను ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేయగా శుక్రవారం వాటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు నరసింహనాయక్, మాజీ సర్పంచ్‌గా గారే నరసయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామచందర్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మడిపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హసన్ పర్తి, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో ప్రగతి గ్రామ సమైక్య సంఘము ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి మరియు హసన్ పర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టే శ్రీనివాసరెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ దాడి రాజీవ్ గాంధీ, మడిపల్లి గ్రామ అధ్యక్షులు మాచర్ల మహేందర్, జంపాల రమేష్, జక్కుల రవీందర్, నీలకంఠం సంఘం అధ్యక్షురాలు కందికొండ శిరీష, సిఏ ముంజ స్వరూప, సభ్యులు జంపాల రమాదేవి, ముంజ లాస్య, మరియు ఏపీఎం ప్రభాకర్ తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ చర్చిలో గుడ్ ఫ్రై డే వేడుకలు



**హసన్ పర్తి, ఏప్రిల్-18 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ రోమన్ కాథలిక్ చర్చిలో ఫాదర్.కె.బాలరాజు, సుపీరియర్ స్వర్ణ, ఉపదేశి.బొర్ర. రాజశేఖర్, సంఘపెద్దలు, సంఘస్థుల ఆధ్వర్యములో గుడ్ ఫ్రై డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిధిగా నేదునూరి సునీల్, ఎర్ర.ప్రకాష్, బాషబోయిన. కుమారస్వామి, కలవచర్ల సుదర్శన్,చర్చి సంగస్థులు మరియు ప్రజలు తధితరులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్ల పంపిణీ

• దాతలకు ధన్యవాదాలు తెలిపిన ఎండి అజీమ్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** వరంగల్ నగరంలోని కాశికుంట ప్రభుత్వ పాఠశాలలో బోగ్గరపు రామకృష్ణ ఆధ్వర్యంలో బాల్య మిత్రులు, కుటుంబ సభ్యుల దాతల సహాయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6 మంది నిరుపేద ఫ్లోర్ వాకర్ వికలాంగులకు శుక్రవారం వీల్ చైర్ లను మరియు ఒకరికి చంక కర్రలను ఉచితంగా ఇవ్వడం జరిగింది. దాతల సహాయంతో నిరుపేద వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్లు ఇప్పిస్తూ వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న రామకృష్ణ కు మరియు వారికి సహకరిస్తున్న దాతలకు, వారి కుటుంబ సభ్యులకు వికలాంగులు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు వీరు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ వికలాంగుల ఫోరం దివ్యాంగ రాష్ట్ర నాయకులు ఎండి అజీమ్, జిల్లా నాయకులు బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, పోరండ్ల సంపత్, బైల గోపి మరియు కాశి కుంట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది మరియు రఫీ తదితరులు పాల్గొనడం జరిగింది.


## ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ కో చైర్మన్‌గా ఊటుకూరి అశోక్ ఎన్నిక



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్రస్థాయిలో ఏర్పాటుచేసిన ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీకి అనుబంధంగా వరంగల్ జిల్లాలో కూడా ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ (టిజీఈ జేఏసీ)ని ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం రాత్రి నగరంలోని టీఎన్జీవో భవన్లో జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల జేఏసీ కో చైర్మన్గా టిపిటి ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ అశోక్‌కు నేతలు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కో చైర్మన్‌గా ఎన్నికైన అశోక్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు మరియు పిఆర్సిని వెంటనే ప్రకటించాలని దీర్ఘకాలంగా అపరిశ్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉద్యోగ సంఘాల నేతలు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## సేవాలాల్ భోగ్ బండార్ విజయవంతం చేయాలి

– ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్



**మరిపెడ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 20వ తేదీన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రలోని నిర్వహించే సద్గురు సంత్ సేవాలాల్ భోగ్ భండారో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింసా వాదిగా,సమాజంలో చైతన్యం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అన్నారు.జీవ హింస వ్యతిరేకంగా ప్రజలంతా ఏకదాటిపై ఉండాలని కోరిన గొప్ప దార్శనికుడని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా బోగ్ భండారో కార్యక్రమానికి గుర్తింపునిచ్చి నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఆదివారం 20వ తేదీన ఉదయం 9 గంటలకు ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడుతోందన్నారు. ఈ పండుగకు నియోజికవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలు,గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్య లో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమల్లు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను, యువ నాయకులు శ్రీను,జాటోతు సురేష్,తదితరులున్నారు.

## నేడే పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- పోలేపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు
- ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్,ఏఎస్పి మౌనిక
- రానున్న కామినేని హాస్పిటల్ నార్కెట్ పల్లి వైద్య బృందం
- పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని పోలీసుల సూచన

దేవరకొండ,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి )
నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని చందంపేట మండలం పోలేపల్లి




గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రారంభించనున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి కామినేని హాస్పిటల్ నార్కెట్పల్లి వారి వైద్య బృందం రానున్నారు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ వారు సూచించారు కామినేని హాస్పిటల్ లో సేవలందిస్తున్న అనుభవాగ్నులైన డాక్టర్ల చేత తమ ఆరోగ్య సమస్యలను పరిశీలించి నాణ్యమైన చికిత్సను అందించనున్నారు అవసరమైన స్కానింగ్ లు మరియు మందులు కూడా ఉచితంగా అందించబడతాయి కావున పరిసర ప్రాంతా ప్రజలు చక్కటి అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని పోలీస్ వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడుతుందని వారు తెలిపారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని పోలీస్ వారు పిలుపునిచ్చారు.

## మోడీని విమర్శించే స్థాయి అద్దంకి దయాకర్ కు లేదు

### బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శివ



మిర్యాలగూడ, ఏప్రిల్ 18,( ప్రజాజ్యోతి ):
ప్రధానమంత్రి మోడీని విమర్శించే స్థాయి అద్దంకి దయాకర్ కు లేదని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శివ అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీలో నీ స్థాయి ఏమిటో అద్దంకి దయాకర్ గుర్తు పెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాంల పార్టీ అని, నేషనల్ హెరాల్డ్ కుంభకోణం లో అడ్డంగా బుక్ అయిన సోనియా, రాహుల్ గాంధీలు జైలుకెళ్లడం ఖాయమన్నారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీలు ధర్నాలు రాస్తారోకోలు చేసిన ప్రయోజనం ఉండదన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని,చట్టం తన పని తాను చేసుకు పోతుంది అన్నారు. స్థాయి మరిచి మరోసారి మోడీ ని, బిజెపిని విమర్శిస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

## మోడీ,అమిత్ షా లను విమర్శించే స్థాయి అద్దంకి కి లేదు

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు



తుంగతుర్తి, ఏప్రిల్18,(ప్రజా జ్యోతి):
నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఈడి ఎక్కడ అరెస్ట్ చేస్తుందనే ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా పై పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో సాయిబాబా మాట్లాడుతూ.. అద్దంకి దయాకర్ కు నోటి దూల ఎక్కువ అని గతంలో సొంత పార్టీ నాయకుల పైన ఇదే విధంగా మాట్లాడితే సొంత పార్టీ కార్యకర్తలు దాడికి సిద్ధపడ్డారని అన్నారు. దయాకర్ టీవీ నటుడని ఆయన టీవీల మీద స్టేజీల మీద తప్ప ఎక్కడ కనపడని అలాంటి వ్యక్తి నిరంతరం దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మోడీ అమిత్ షా లను ఒక దేశ ప్రధాని అని గౌరవం లేకుండా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.దయాకర్ చదువుకున్న చదువు ఇదే సంస్కారం నేర్పిందా అని పాకిస్తాన్ ను ప్రేమించేటోనికి భారతదేశాన్ని అభివృద్ధి చేసే మోడీ అంటే కోపమే ఉంటుందని అన్నారు. పిచ్చి మాటలు మానుకొని వచ్చిన పదవితో ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

## చెక్కులను అందజేసిన మాజీ కౌన్సిలర్ లయీక్ అహ్మద్

భువనగిరి,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):
భువనగిరి,పట్టణానికి చెందిన మాదాసు లింగం,60,000 వేల,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మరియు కుబ్రా భాను,యొక్క 27,500 చెక్కును శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, సహకారంతో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ,లయిక్ అహ్మద్,చేతుల మీదుగా వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా



లయిక్ అహ్మద్ మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,అహర్నిశలు పేద ప్రజల అభివృద్ధికై పాటుపడుతున్నారని, వారు నిరంతరం పేద ప్రజల బాగుకై ఆలోచిస్తారని అన్నారు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను పేద ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల వెంబటి ఉంటుందని అన్నారు



# విచారణ ఏమైంది?

## మోతె డబుల్ బెడ్ రూమ్‌పై ఎమ్మెల్యే ఆదేశాలు బేకతారు

- ఫిర్యాదులు, వినతి పత్రాలు, పత్రికల్లో కథనాలు వస్తున్నా అధికారులలో రాణి చలనం
- ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి ఆదేశాలనూ పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- మాజీ ప్రజా ప్రతినిధి సహకారంతో పైరవి కారి అడ్డుపుల్ల!
- ఓ రెవెన్యూ అధికారి అండతో విచారణకు రాకుండా అడ్డుకుంటున్న వైనం
- డబుల్ బెడ్ రూమ్ వివరాలు మా దగ్గర లేవని బుకాయిస్తున్న అధికారులు
- ఎవరైనా ఇస్తే చర్యలు చేపడతామని అధికారులకు తహసీల్దార్ బెదిరింపులు



మోతె ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):
64 ఇల్లు మంజూరు అయితే 25 ఇండ్లకు పైబడి అర్హతలు లేని వారు ఉన్నారు. వారు 5 లక్షల నుంచి ఏడు లక్షల వరకు మధ్యవర్తుల ద్వారా విక్రయాలు




జరుగుతున్నారని గత పది రోజులుగా మోతే గ్రామానికి చెందిన ఇల్లే నిరుపేదలు అధికారులకు విన్నవించుకోవడంతోపాటు గత నాలుగు రోజుల క్రితం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దృష్టికి తీసుకువచ్చారు. డబల్ బెడ్ రూమ్ అక్రమాలపై విచారణ చేపట్టి నిరుపేదలకు అందే విధంగా చూడాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది అయినప్పటికీ నేటికీ వాటిపై దృష్టి సారించడం లేదు ప్రస్తుత రెవెన్యూ సిబ్బంది ఇది ఇలా ఉంటే నిరుపేదలు డబల్ బెడ్ రూమ్ మొదటి విడతలు అర్హతలు ఉన్నవారిని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అప్పటి రెవిన్యూ సిబ్బంది గ్రామసభ నిర్వహించి ఆరుల జాబితాలు చేర్చారు తీరా చూస్తే పంపకాల్లో వారి పేర్లు లేవు డబ్బులు తీసుకొని నేటి వరకు పట్టాలు అందజేయకుండానే 64 మందికి ఇళ్లల్లోకి తోలారు గత పది రోజుల నుంచి ఈ

**గత ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో నిరుపేదలను గుర్తించి వారికి డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని చూస్తే అర్హతలు ఉన్న వారిని వదిలిపెట్టి ఎవరైతే లక్ష రూపాయల పైబడి ఇస్తారు వారికి మాజీ ప్రజాప్రతిని పైరవి కారి కలిసి వసూలు చేసి డబల్ బెడ్ రూమ్ పంపిణీ చేశారని మోతే గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.**

విషయాలపై గ్రామంలో ఆరోపణలు వెల్లువెత్తు ఉండడంతో పత్రికల్లో కథనాలు వస్తున్నాడంతో జిల్లా అధికారులు ఏ విధమైన చర్యలు చేపడతారని ఆందోళనతో పైరవీకారి రెవిన్యూ కార్యాలయంలో అధికార సలహాలు తీసుకొని పై అధికారుల దృష్టికి వెళ్లకుండా తాపత్రయ పడుతున్నట్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు 64 ఇళ్లలో సగానికి పైబడి ఇళ్లకు తాళాలు వేసుకొని ఉంటున్నవి నిరుపేదలైతే ఇండ్లు ఇచ్చిన వెంటనే వాటిలో జీవనం కొనసాగించాలి. కానీ మరోచోట ఇల్లు వ్యవసాయ భూములు ఉన్నవారు రేటు అధికంగా వస్తదని ఉద్దేశంతో వాటిని ఇప్పుడు అమ్మలా ఎవరికి అమ్మాలా మధ్యవర్తులను సంప్రదిస్తున్నారు ఇదిలా ఉండగా పత్రికల్లో కథనాలు రాసిన వారిని పైలవీకారులతో కలిసి కొందరు కథనాలు రాయొద్దని వాదిస్తున్నారు ఒక్కో ఇల్లుకు లక్ష రూపాయలు చొప్పున 20 లక్షల పైబడి పైరవీకారి మాజీ ప్రజాప్రతిలకు ముట్ట చెప్పినట్లు మండల కేంద్రంలో గుసగుసలాడుతున్నారు. జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే ఆదేశాలు అమలు చేయని రెవెన్యూ అధికారులపై చర్యలు చేపట్టడంతో పాటు అక్రమాలకు పాల్పడ్డ వారిని గుర్తించి డబల్ బెడ్ రూమ్ లను నిరుపేదలకు అందించాలని కోరుతున్నారు. డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలు చేపట్టిన తర్వాత మిగిలిన ప్రభుత్వ భూమిని మరికొందరు అక్రమంగా ఫెన్సింగ్ నిర్మాణం చేపట్టి ఆధీనంలో తీసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలో ఉన్న ఈ అక్రమ భూ దందాను కనీసం పర్యవేక్షణ చేయలేని స్థితిలో రెవెన్యూ అధికారులు ఉన్నారు. అన్నదానికి ఇదే నిదర్శనం

### తహసీల్దార్ శ్రీకాంత్ వివరణ

మా రెవిన్యూ కార్యాలయంలో డబల్ బెడ్రూంలో సంబంధించిన వివరాలు ఏ విధమైనవి లేవు. మీరేమైనా ఇస్తే చర్యలు



చేపడతామని చర్యలు చేపడతాం ఆందోళన చేపట్టిన మాకేమి అభ్యంతరం లేదు నేను విధులు లేనప్పుడు ఈ డబల్ బెడ్ రూమ్ లు పంపకాలు జరిగాయని ఇన్చార్జి తహసీల్దార్ శ్రీకాంత్ వివరణ ఇచ్చారు.

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విశ్వసించే ప్రభుత్వం మాది

### రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుంది

### రైతన్నలు నేడు తలెత్తుకుని దర్జాగా తిరిగే రోజులు వచ్చాయి

### తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి, ఏప్రిల్ 18,(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజాపాలనలో రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రావులపల్లి ఎక్స్ రోడ్డు తండాలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైతన్నలు నేడు తలెత్తుకుని దర్జాగా తిరిగే రోజులు వచ్చాయని రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విశ్వసించే ప్రజా ప్రభుత్వం మాది అని అన్నారు. రాష్ట్రంలోని రైతాంగం నేడు అతి పెద్ద పండుగ జరుపుకుంటోందన్నారు. ఇంతకాలం రుణ భారంతో బతుకు భారమైన తెలంగాణ రైతన్నలు నేడు రుణమాఫీ తో కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని అన్నారు. ఎన్నికల సందర్భంగా వరంగల్ లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ కు అనుగుణంగా, దేశంలో ఎక్కడా జరగని విధంగా రైతన్నలకు రెండు లక్షల రూపాయల వరకు ఏకకాలంలో రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేస్తున్నాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులతో వారు మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లో నే ధాన్యం విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. ధాన్యం డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి



నాలుగు రోజుల్లో గా జమ చేసేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి మారయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాస్ రావు, ఐకెపి నిర్వాహకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈడీ కేసులకు కాంగ్రెస్ భయపడదు

### రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

### బిజెపి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుంది

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి, ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి):
బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుంది. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి




వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి, దేవుని గుట్ట తండా గ్రామాల్లో జై బాపు%ొ%! జై భీమ్%ొ% జై సంవిదాన్%ొ%అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో అధ్యక్షతన నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజలతో కలిసి రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించారు. అహింస, శాంతి సిద్ధాంతాలను పాటిస్తూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకై అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తిని గాంధీజీ ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా వ్యతిరేక ఉద్యమ స్వరాన్ని అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెంకన్న యాదవ్ ధ్వజమెత్తారు. భాజపా ఎన్ని ప్రతీకార చర్యలకు దిగినా భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. భారత రాజ్యాంగం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్. కాంగ్రెస్ కార్యకర్తలంతా సోనియా, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని,రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ




అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాస రావు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్ము జోహార్, కోరుకొప్పుల నరేష్,కొండ రాజు, పెద్దబోయిన అజయ్, బొంకూరి రంజిత్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్, చిరంజీవి,వెంపటి మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ నర్సయ్య,జిల్లా నాయకులు కొండ వెంకన్న,కలకోట్ల మల్లేష్, మారగాని వెంకటయ్య, దేవరపు రమేష్, చెడే అంబేద్కర్, మూరగుండ్ల వీరయ్య, మంగళపల్లి నాగరాజు,బొంకూరీ నాగయ్య, బొంకురి రమేష్,సుమన్, పులుగుజ్జ నరసయ్య, సోమయ్య మాదరబోయిన రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా!

### ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

హాలియా,ఏప్రిల్18(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని అధైర్యపడవద్దని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే





కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మండలంలోని బంటు వారి గూడెం గ్రామానికి చెందిన చింతకాయల కిరణ్ కుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి శుక్రవారం స్వయంగా ఇంటికి వెళ్లి మృతుడు కిరణ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు ఆపదలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని అధైర్యపడవద్దని, భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,కాలం శేఖర్ రెడ్డి,కొండా కొండల్,మాజీ ఎంపీటీసీ కొండా రమేష్,మల్ రెడ్డి వెంగల్ రెడ్డి,బిల్లా కంటి మహేష్,పందుల సత్యనారాయణ,చీమల కోటయ్య,నర్సింగ్ పెద్దులు, చింతకాయల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి:ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

చిట్యాల ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి)
ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, తగిన మౌలిక సదుపాయాలు కల్పించి,ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని మల్లన్న గుట్ట సమీపంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పలువురు రైతులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ పంటలు ఎండిపోగా, చిట్యాల మండలం లో సుమారు రెండు వేల ఎకరాల్లో వరి పొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి ముప్పది ఐదు వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరువు వల్ల పంట లేక వనిపాకల వంటి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా,జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను,మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు,గుడిసె లక్ష్మినారాయణ, ఐతరాజు యాదయ్య,రూపని ఇద్దయ్య, బొడ్డు బాబురావు,గాదె ఎల్లేష్,గోకుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుని కుటుంబానికి
# 15000 ఆర్థిక సహాయం అందజేత!



**బీర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 18** బీర్కూర్ మండలంలోని బరంగేడ్గి గ్రామంలో తోటి మిత్రుడు 2000-2001 10%ష్ట్ర% బ్యాచ్ లో చదువుకున్న మిత్రుడు గాజుల సాయిలు గత కొన్నిరోజులుగా అనరోగ్యం బారిన పడి ఇటీవల సోమవారం మరణించడంతో తోటి మిత్రులు వారికుటుంబ సభ్యులకు 15000 రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో తీరని లోటని ధైర్యం కోల్పోవద్దని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రాజేందర్, రమేష్, నగేష్, రవీందర్, పీరిగొండ, శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సత్తా చాటుదాం..చలో హైదరాబాద్!
### - మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు ఎక్కడ?





**బాన్సువాడ ప్రజా జ్యోతి ఆర్ సి ఏప్రిల్ 18.** ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసి, పోలీస్ కేసులో ని ఇరుక్కుని ఇబ్బందులుపడ్డమలిదశఉద్యమకారుల సత్తాచాటుకునేసమయంఆసన్నమైందని, ఈనెల 20, 21తేదీల్లోహైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టే ధర్నా కార్యక్రమంలో పాల్గొని డిమాండ్ల నెరవేర్చుకుందాం మని బాన్సువాడ నియోజకవర్గం మలిదశ ఉద్యమకారుల ప్రధాన కార్యదర్శి ఉడుత గంగాధర్ గుప్తా, బాన్సువాడ మండలం కమిటీ ప్రధాన కార్యదర్శి గంజి వార్ చందులు పిలుపునిచ్చారు. నిజాంబాద్ ఉ మ్మడి జిల్లాలోనిప్రతిగ్రామంలోనిఉద్యమకారులు చలో హైదరాబాద్..చలో ఇందిరాపార్క్ కార్యక్రమానికి విచ్చేసివిజయవంతం చేయాలని కోరారు. ప్రత్యేక రాష్ట్రం రాకముందు ఆంధ్ర పెత్తందారుల చేతిలో నష్టపోయామని, పోలీస్ కేసులతో ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా ఉ ద్యమకారులను పక్కన పెట్టడం జరిగిందని వాపోయారు. కాంగ్రెస్ అధికారంలో రావడానికి మలిదశ ఉ ద్యమకారులను గుర్తిస్తామని, వారికి న్యాయం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారని వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల డిమాండ్లు నెరవేర్చుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఉ ద్యమకారుల ఫోరం జేఏసీ పిలుపుమేరకు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఉద్యమకారులందరూ హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి, వారికి గుర్తింపు ఇవ్వాలన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు - నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు - భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





**ప్రజాజ్యోతి :నిజామాబాద్ ఏప్రిల్ 18 :** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం డిచ్పల్లి మండలంలోని నడిపల్లిలో, మోపాల్ మండల కేంద్రంలో గల రైతు వేదికలలో వేర్వేరుగా నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉ ంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉ ండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఐడిసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, నిజామాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిచ్పల్లి మండల స్పెషల్ ఆఫీసర్ యోహాన్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## డీహైడ్రేషన్ రాకుండా
# ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ పంపిణీ!
### - ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడంతో తగు జాగ్రత్తలు తీసుకుంటున్న వైద్యాధికారులు!





**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ, బీర్కూర్ ఏప్రిల్ 18.** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలంలో నీ బైరాపూర్ గ్రామంలో ఉపాధి కూలీలకు డిహైడ్రేడ్ కు గురి కాకుండా వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు పారసట్ మాల్ మాత్రలు ఇచ్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎం ఎం ఎల్ హెచ్ పి ప్రీతి సూచించారు. అనంతరం ఎం ఎల్ హెచ్ పి, ప్రీతి మాట్లాడుతూ పెద్దవాళ్లు గాని చిన్న పిల్లలు గాని ఎండలో ఎక్కువగా తిరగద్దని నీడ పట్టుకు ఉండాలని నిమ్మరసం మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడంతో ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆసుపత్రికి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కావ్య, ఝాన్సీ , ఆశ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుని మోరి స్థలాన్ని
# కబ్జా చేసిన బిక్కనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్
### - అధికారులు తన మాటను కాదనరనే నమ్మకం
### - పక్కనున్న ఖాళీ స్థలం ఓనర్లను బెదిరిస్తున్న బిక్కనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 18.** ప్రజా ప్రతినిధి అంటే పదిమందికి ఆదర్శంగా ఉంటూ తాను తప్పు చేయకుండా ఇతరులు తప్పు చేయకుండా చూడవలసిన బాధ్యత ప్రజా ప్రతినిధి ప ఉ ంటుంది. అలాంటి ప్రతినిధులే ఇతరుల స్థలాలను కబ్జా చేస్తూ, సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వారి స్థలం పక్కన ఎంత ఉంటే అంత స్థలాన్ని కబ్జా చేయడమే నేటి ప్రజా ప్రతినిధుల లక్ష్యంగా మారింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు మోహన్ మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం జనగామ గ్రామానికి చెందిన పాత రాజు గతంలో గ్రామ సర్పంచ్, ప్రస్తుతం భిక్కనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా విధులు నిర్వహిస్తూ ఓ సామాన్యునికి చెందిన సుమారు 35 గజాల మోరి స్థలాన్ని కబ్జా చేసినట్లు బాధితుడు జనగామ గ్రామానికి చెందిన డాకూరి మోహన్ పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ తనకు జనగామ గ్రామంలో 4 - 73 నెంబర్ గల ఇల్లు ఉందని, దాని వెనకాల నుండి గతంలో మద్దూరి కృష్ణారెడ్డి అనే వ్యక్తి మక్క గుడ్డం గుండా నా ఇంటిలో నుండి వృధా నీరు, వర్షపు నీరు వెళ్లేందుకు మోరి ఉండేదని ఒకానొక సమయంలో మద్దూర్ కిష్టారెడ్డి అనే వ్యక్తి ఇందులో నుండి వచ్చే నీటి వల్ల తన పంటకు ఇబ్బంది కలుగుతుందని మోరిని మూసివేయగా నేను వెళ్లి అతనిని బతిమిలాడి అతని వద్ద గజం వెడల్పుతో మోరి కోసం 65 గజాల స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అట్టి స్థలాన్ని ఆ తర్వాత అక్కడ పాత రాజు భిక్కనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినటువంటి స్థలాన్ని కొనుగోలు చేసి దాని పక్కన ఉన్న నా స్థలాన్ని కబ్జా చేసి నేను అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకుడిని నన్ను నువ్వు ఏమి చేయలేవంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారు. బుధవారం రోజు బిబిపేట ఎస్సై సమక్షంలో నాకు స్థలాన్ని అమ్మినటువంటి మద్దూర్ కిష్టారెడ్డి నేను కుమ్మరి మోహన్ కు స్థలాన్ని అమ్మిన మాట వాస్తవమని ఆస్థానం అతనేదేనని చెప్పినా పాత రాజుతో పాటు మరొక డబ్బు గల వ్యక్తి అయినా కుమ్మరి శ్రీనివాస్ అనే వ్యక్తి నా స్థలంలో అక్రమంగా కూడా నిర్మించడమే కాకుండా నన్ను బూతులు సైతం తిట్టడం జరిగింది. వీరిద్దరిపై గ్రామపంచాయతీలో సంవత్సర కాలం నుండి ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదు. వివిధ కారణాలు చెబుతూ తప్పించుకుంటున్నారు. ప్రస్తుతం డబ్బు గల వ్యక్తి కుమ్మరి శ్రీనివాస్ ఆ గోడ నిర్మించడం వల్ల నా ఇంటిలో నుండి వర్షపు నీరుతో పాటు వృధా నీరు వెళ్లడం లేదు దీంతో నాకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ రాజకీయ నాయకుని పై, డబ్బుందనే అహంకారంతో విర్రవీగుతున్న కుమ్మరి శ్రీనివాసలపై తగిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నాను. ఈ విషయాలపై గురువారం గ్రామ కార్యదర్శి అక్రమంగా నిర్మించిన గోడను తొలగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.

# ఛలో వరంగల్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 18.** బాన్సువాడ నియోజకవర్గం లోని మోస్రా మండలంలో శు క్రవారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో ఛలో వరంగల్ భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు జుబేర్ మాట్లాడుతూ ఛలో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు ప్రతి మండలంలోని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు వరంగల్ సభకు తరలిరావాలని సూచించారు సాయిలు,పసుల ప్రశాంత్ రెడ్డి, కొత్తిమీర కార్ విజయ్, హలీం, ఖదీర్ ఖాన్, కొండేపు గణేష్, నక్కల సాయిలు, షాదుల్లా, గొల్ల ప్రశాంత్, గొల్ల దిలీప్,సంజయ్ యాదవ్, తడితరులు పాల్గోనడం జరిగింది.



# ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్ష సమావేశం
### - జహీరాబాద్ పార్లమెంట్లో



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 18.** శుక్రవారం గాంధీభవన్ లో జహీరాబాద్ పార్లమెంట్ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరియు పీసీసీ అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన ఏఐసీసీ సెక్రటరీలు విశ్వా నాథన్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ బీసీ మైనారిటీ , %ాజ% ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తో హాజరైన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ అంబర్ సింగ్ పాల్గొనడం జరిగింది.

#### అంతరించిపోతున్న నాటకానికి రూపకల్పన చేసినా
### కలియుగ పున్న నాటక బృందం వారి ఆధ్వర్యంలో
### శ్రీ మల్లికార్జున స్వామి జీవిత చరిత్ర యక్షగాన నాటక ప్రదర్శన కార్యక్రమం


**సదాశివ నగర్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో బాలరాజ్ పంతులు. నర్సింలు పంతులు ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి జీవిత చరిత్ర యాక్షగానం శివ శంకర భజన మండలి కలియుగ పొన్న నాటక బృందం. ఆధ్వర్యంలో నేటి నుండి ఈనెల 20 - 4- 2025 వరకు శ్రీ మల్లికార్జున స్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన కార్యక్రమము ఉంటుందని కలియుగ పొన్ననాటక బృందం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూంపల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రజలు వచ్చి ఈ నాటక ప్రదర్శన చూడవలసిందిగా కలియుగ పొన్న నాటక ప్రదర్శన బృందం తెలిపారు. అంతరించిపోతున్న నాటక ప్రదర్శనకు రూపకల్పనగా నేడు శ్రీ మల్లికార్జున స్వామి జీవిత చరిత్ర యక్షగాన నాటక ప్రదర్శన ఉంటుందని. బాలరాజ్ పంతులు నర్సింలు పంతులు తెలిపారు

# పిడుగుపాటుకు 40 మూగజీవులు మృతి



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 18** కామారెడ్డి మండల పరిధిలోని ఇస్రోజివాడి గ్రామంలో కడారి దేవయ్యకు చెందిన 40 గొర్రెలు శుక్రవారం సాయంత్రం పిడుగు పాటుకు గురై మృతి చెందాయి. రోజూ మాదిరిగా దేవయ్య గ్రామ శివారులో తన గొర్రెలను మేపుతుండగా అనుకోకుండా వీచిన ఈదురు గాలులతో పిడుగుపడి చనిపోయినట్లు తెలిపాడు. ఈ దుర్ఘటనతో తమ జీవనాధారాన్ని పూర్తిగా కోల్పోయామని భారీగా ఆర్థిక నష్టం జరిగిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

# లారీని ఢీకొని మోటర్ సైకిలిస్ట్ మృతి



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 18** కామారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలోని ఆర్టీఓ చెక్ పోస్ట్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం లారీని మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో మోటార్ సైకిలిస్ట్ శ్రీను సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. శ్రీను అనే యువకుడు కల్వరాల్ గ్రామం అని సమాచారం. పోలీసులు చేరుకుంటున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**కామారెడ్డి ప్రజాజ్యోతి రూరల్ ఏప్రిల్ 18** క్యాసంపల్లి విలేజ్ లో రాత్రి సమయం రెండు గంటల ప్రాంతంలో శివాల గంగయ్య అనే వ్యక్తి వయస్సు.46. ఉంటుంది. అతని భార్య రాధా.41.మరియు వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు మనస్థాపం గురై వాళ్ళ ఇంట్లోనే వైరు తీగతో ఉరి వేసుకున్నాడు వాళ్ళ ఇంటి పక్కన నాన్న కనబడడం లేదని పిల్లగాడు చూడడం వలన వైర్ తో ఉరిబిగించుకున్నాడు ఊరు పెద్దల సమక్షంలో గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించి. దేవునిపల్లి ఎస్సై రాజు పోలీస్ బృందము మరియు ఊరు పెద్దలు కలిసి అతని పోస్టుమార్టం అందరి సమక్షంలో పూర్తి చేశారు.

# క్రైస్తవులకు ప్రధానమైనది గుడ్ ఫ్రైడే!



**బాన్సువాడ ప్రజాజ్యోతి ఆర్ సి ఏప్రిల్ 18** యేసు నామస్మరణంతో మార్మోగిన చర్చిలు. క్రైస్తవులకు ప్రధాన పండగల్లో గుడ్ ఫ్రైడే ఒకటి. పండగ సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరులు, ఉదయం నుంచి ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గం లోని పలు చర్చిల్లో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో క్రైస్తవులు ప్రార్థనలు జరిపారు. యేసు నామస్వరంతో చర్చిలు మారుమోగాయి. ఆయా చర్చిల్లో దైవ సేవకులు యేసు గొప్పతనం గురించి వివరించారు. బాన్సువాడ సిఎస్ఐ చర్చిలో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని దైవారాధన చేశారు. యేసు మరణం గురించి, గుడ్ ఫ్రైడే ప్రాధ్యానత గురించి రెవరెండ్ ఏసుదాసు విపులంగా భక్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ సందర్భంగా చర్చ్ మెంబర్ సూర్య జేమ్స్ మాట్లాడుతూ శనివారం బాన్సువాడలో నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో క్రైస్తవుల తో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు దేవ సుకుమార్, గడ్డం దేవదాస్, జార్జి స్టీవెన్, రీగన్, సూర్య జేమ్స్, గడ్డం శాంతకుమారి, తారా రాజేందర్, నరేంద్ర ప్రసాద్, సంజీవులు పెద్ద ఎత్తున క్రైస్తవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం

సంగునూరు( ప్రజా జ్యోతి)
తిమ్మాయిపల్లి గ్రామంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ





వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు గణపతి పూజ, అమ్మవారికి పంచాఆమృతాలతో అభిషేకం, దంపతులు అమ్మవారికి ఇంటి నుంచి వాటర్ తీసుకొచ్చి అభిషేకం చేయడం జరిగింది. భజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి,ఆలయ అధ్యక్షులు చల్లారం రజనీకార్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల పాడిపంటలు, సమృద్ధిగా వర్షాలు కురవాలని గ్రామస్తులందరూ కూడా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారి కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## చలనచిత్ర పరిశ్రమల్లో డైరెక్టర్ వినయ్ బాబుకు గౌరవ డాక్టరేట్






హుస్నాబాద్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):
20ఏండ్లు గా చలన చిత్రపరిశ్రమ లో సేవాలాందించినందుకు (ది బెస్ట్ ఫిలిం మేకర్) గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు ప్రాంత చిత్ర పరిశ్రమ కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వినయ్ బాబు మాట్లాడుతూ నా బాధ్యత ఇంక పెరిగిందన్నారు. ప్రస్తుతం నేను చెస్తున్న సినిమా 100 శాతం పెద్ద కమర్సియల్ హిట్ కొట్టాలనే తపన పట్టుదలతో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ప్లాన్ చేస్తున్నానని ఆకళామా తల్లి బిడ్డగా ఆతల్లి అనుగ్రహంతో ఈ చిత్ర పరిశ్రమాలో పయనిస్తున్నానన్నారు. డాక్టరేట్ రావడం చాలా సంతోషం ముందు ముందు ఆస్కార్ అవార్డు తీసుకోవాలని నా ఆశ దాని కోసం తగిన కృషి చేస్తానని తప్పక ఆస్కార్ అవార్డు కొట్టుతానని నా దృఢ సంకల్పం అన్నారు. నేనే చేసే సినిమా అన్ని వివరాలు అధికారికంగా త్వరలో ప్రకటిస్తానని ఇప్పటికే సాంగ్స్ రికార్డింగ్ పూర్తి చెసుకొని చిత్రీకరణకు సిద్ధంగా ఉందన్నారు. ఈ చిత్ర పరిశ్రమలో ఎవరు గొప్ప ఎవరు తప్పు కాదు సరైన అవకాశం, సపోర్ట్ చెసే ప్రొద్యూసర్ ఉంటే ప్రయత్నిస్తున్న వాళ్ళందరూ గొప్పవారే ఎవరు నిరుత్సాహ పడొద్దన్నారు. ప్రయత్నిస్తు మరణిస్తే గెలిచినట్టే, ప్రయత్నం విరమిస్తే బతుకున్న చచ్చినట్టే అని తెలిపారు.

## వర్ధరాజ్ పల్లి, గోవర్ధన గిరి గ్రామాలలోఉపాధి హామీ పనుల వద్ద చలివేంద్రం చేసినసొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

తోగుట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) : మండలంలోని వర్ధరాజ్ పల్లి, గోవర్ధన గిరి గ్రామాలలోని ఉపాధి హామీ పనుల కోసం వచ్చిన ప్రజలకు త్రాగునీటి సౌకర్యాన్ని సొసైటీ





చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఉపాధి హామీ ప్రజలకు పనుల వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి,కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ పనులను కొనసాగించాలని అన్నారు. ఉపాధి హామీ పనులు కొనసాగినన్ని రోజులు కూలీలకు త్రాగు నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వారితో మాట్లాడుతూ పనులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులు చేస్తున్న వారి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులకు వచ్చినవారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్,పడితం శ్రీనివాసరెడ్డి,ఎల్లం,నంట పరమేశ్వర్ రెడ్డి, రాఘవులు,జనార్దన్,కనకయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ నంట స్వామి రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారంలో యువజన సంఘాల ఉద్రిక్తత

### విగ్రహాల ఏర్పాటుకు అనుమతి పొందాలి

## అతిక్రమిస్తే కఠిన చర్యలు: డిఎస్పి ప్రసన్నకుమార్

కొల్చారం (ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కొల్చారం గ్రామానికి వెళ్లే దారి మధ్యలో విగ్రహ ఏర్పాటు చేయడంతో అదే దారిలో విగ్రహానికి ముందుగా చత్రపతి శివాజీ జెండా ఏర్పాటు చేయడంతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ విషయమై శుక్రవారం నాడు మరోమారు విగ్రహానికి సంబంధించిన న్నతాధికారులతో కూడిన అప్రోల్ కమిటీ అనుమతి పొందిన తర్వాతనే విగ్రహాలను స్థాపించాలని సూచించారు. మండల కేంద్రం కొల్చారం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతికి ముందు రోజు 13 న అర్ధరాత్రి 765 డి జాతీయ రహదారి నుండి కొల్చారం గ్రామంలోకి వెల్లె ప్రధాన రహదారి నడిబొడ్డున అనుమతి లేకుండా అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామానికి చెందిన దళిత యువకులు ప్రారంభించారు. దీంతో చేసేదేం లేక ఎస్ఐ మహమ్మద్ గౌస్ వెనుదిరి గారు ఐతే పంచాయతీ రాజ్ జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించిన స్పందించకపోవడంతో స్థానిక యువజన సంఘాల నాయకులు దానికి ముందు బాగానే చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామంటూ పంచాయతీ కార్యదర్శి విజ్ఞాపన పత్రాన్ని అనుమతి కోరుతూ అందజేశారు. చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం శుక్రవారం ఉదయం గుంతలు తవ్వుతుండగా ఎస్సై మహమ్మద్ అడ్డుకొని నిలిపివేశారు. దీంతో సమాచారం తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు యువకులు. చత్రపతి యువజన సంఘాల యువకులతో వాగ్వి వాదానికి దిగడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. చేసేదేం లేక మెదక్ నుండి అదనపు బలగాలు





ఏర్పాట్లను యువజన సంఘాలు ముమ్మరం చేయడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. విషయం తెలుసుకున్న డీఎస్పీ వెంటనే కొల్చారం చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు అనుమతి తప్పనిసరి పొందాలని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌసులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేయాలంటే ఎవరైనా సరే జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ ,డిపిఓ ఉ ఏర్పాటు చేశారు. కాగా స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్ విగ్రహాన్ని స్థాపించిన యువకులను ప్రారంభించకుండా ఎంత నివారించిన అది కుదరలేదు. కాగా హనుమంతు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయడం సరైన విధానం కాదని పంచాయతీ కార్యదర్శి అంజయ్య, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్ సైతం ఎంత నచ్చజెప్పినా విగ్రహాన్ని తీసేది లేదంటూ కరాకండిగా చెప్తూ జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అనిల్ తో కలిసి కొబ్బరికాయలు కొట్టి అంబేద్కర్ విగ్రహాన్ని తీయించి మరోచోట ఏర్పాటు చేస్తామని యువజన సంఘాల నాయకులకు చెప్పి గ్రామ ప్రత్యేకాధికారి స్థానిక తహసిల్దార్ గఫార్మియా కు సమస్యను కార్యదర్శి వివరించారు.కాగా నాలుగు రోజులు గడవగా పరిస్థితి ఉధృతంగా మారడంతో దళిత సంఘాల నాయకులతో తహసిల్దార్ మాట్లాడి విగ్రహాన్ని తీసివేసి మరో చోట ఏర్పాటు చేద్దామని ఎంత సర్ది చెప్పి సముదాయించిన విగ్రహాన్ని తీసేది లేదంటూ సమాధానం ఇచ్చారు. తాసిల్దార్ ను విషయం తెలుసుకుని స్థానిక విధాన సంఘాల నాయకులు రప్పించి ఇరువర్గాల యువకులను బెదరగొట్టి పంపించేశారు. వాహనంతో పాటు బస్టాండ్ వద్ద అదనపు బలగాలతో పికటింగ్ చేశారు. ఆర్డీవో ఆధ్వర్యంలో మండలం తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు సమక్షంలో శనివారం ఉదయం సమావేశం ఏర్పాటు చేసి ఇరు వర్గాలను పిలిపించి శాంతియుత వాతావరణంలో సముదాయంచి విగ్రహాల ఏర్పాటును విరమించుకోవాలని సూచిస్తాం లేదంటే చట్ట పరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ ప్రసన్న కుమార్ హెచ్చరించారు.

## అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కల్పించాలి

### ఇరువర్గాలను సముదాయించి సమస్య సర్దుమణిగించాలి

### కేవీపీస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కడారి నాగరాజు

కొల్చారం (ప్రజాజ్యోతి)
కొల్చారం మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిరోజు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం తొలగించాలనే ఉ



దేశ్యంతో గ్రామంలో ఒకవర్గానికి చెందిన వారు అంబేద్కర్ విగ్రహం ముందు జెండా పాతడం జరిగిందని కేవీపీస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. ప్రపంచ మేధావులలో అంబేద్కర్ ఒకరని అతని విగ్రహాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్మిస్తుంటుంటే దేశంలో, రాష్టంలో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు, రక్షణ శాఖ విఫలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అంబేద్కర్ జయంతులు వస్తే అందరూ నాయకులు వచ్చి ప్రగల్భాలు పలికిన అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చడంలో ఏ ఒక నాయకుడు ముందుకు రావట్లేదన్నారు. మెదక్ జిల్లాలో అంబేద్కర్ విగ్రహంలు నిర్మించడం కంటే ఉన్న విగ్రహాలను ఎలా తొలగించాలనే అధికారులు చూస్తున్నారు. తప్ప మరొకటి కనిపించడం లేదన్నారు. ఈ మధ్యకాలంలో జిల్లాలో అనేక సంఘటనలు జరుగుతున్న జిల్లా అధికారులు, రక్షణ శాఖలు అవగాహనా కల్పించడంలో విఫలం చెంధరణి గుర్తుచేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కొల్చారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే గ్రామంలో ఒకవర్గం ఉదేశ్యపూర్వకంగా అల్లర్లు సృష్టించాలని విగ్రహం ముందు కావాలనే జెండాలు పాతరని మండిపడారు. ఒకవేళ అల్లర్లు సృష్టించే ఉదేశ్యం లేకుంటే విగ్రహం ఏర్పాటుకంటే ముందే జెండా పాతేవరని గుర్తుచేశారు. రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల మహా నాయకుడు విగ్రహం ఏర్పాటు చేసేదాంట్లో అందరూ ఉత్సహంగా పాల్పంచుకోవాల్సింది పోయి ఉన్న విగ్రహం తొలగించే కుట్ర చేసే విధానం సరైనదికాదని, గ్రామంలో ఇరు వర్గాల మధ్య అల్లర్లు సృష్టించే వ్యక్తులకు రక్షణ శాఖ అవగాహనా కల్పిస్తూ నిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కల్పించాలని కోరారు. ఇరు వర్గాల మధ్య సఖ్యత కుదిరే వరకు గ్రామంలో, విగ్రహం వద్ద పోలీస్ పికేటింగ్ ఏర్పాటు చేయాలనీ ఆయన కోరారు.

## అకాల వర్షం.. తడిసిన ధాన్యం

- అన్నదాతలపై ప్రకృతి పగబట్టింది
- సాగునీరు అందక ఎండిపోయిన సగం పంటలు
- మరికొంత పంట వడగండ్ల వానతో పంట పొలంలోనే రాలిపోయిన ధాన్యం
- ఆరబోసి అమ్మకానికి సిద్ధం చేసిన ధాన్యం వాననీటి పాలు

నంగునూరు ( ప్రజా జ్యోతి ):
అన్నదాతలపై ప్రకృతి పగబట్టింది. సగం పంటలు సాగునీరు అందక ఎండిపోగా మరికొంత పంట వడగండ్ల వానతో పంట పొలంలోనే ధాన్యం రాలిపోయింది. ఆరబోసి అమ్మకానికి సిద్ధం చేసిన ధాన్యం వాననీటి పాలైంది. ఈదురు గాలులతో





కూడిన వర్షానికి నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో కొనుగోలు కేంద్రాల వద్ద నిలువచేసిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. రైతులు అవస్థలు పడినా లాభం లేకపోవడంతో ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. కొండంరాజుపల్లి ఖాతా ఘనపూర్ అక్కనపల్లి గ్రామాల్లో వరి చేన్లు నేలరాలి అన్నదాతకు కన్నీళ్లను మిగిల్చిం ది. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## ప్రత్యేక పాలనలో.. పారిశుధ్యం

నర్సాపూర్(ప్రజాజ్యోతి)
గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం పడకేసి అస్తవ్యస్తంగా



తయారైంది. సర్పంచుల పదవి కాలం ముగియడంతో గ్రామ కార్యదర్శుల పాలనే కొనసాగుతుంది. మండల పరిధిలోని నత్నయపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు నోచుకోవడం లేదు. నిత్యం విధుల్లో గ్రామాన్ని పరిశుభ్రం చేయాల్సిన పంచాయతీ సిబ్బంది, పాలనాధికారి పట్టించుకోకపోవడంతో పారిశుధ్య పనులు పడకేశాయి. రోడ్ల వెంబడి,మురుగు



కాల్వలలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుందని గ్రామస్తులు ఆరోపించారు. రెండు రోజులుగా విరివిగా కురుస్తున్న వర్షానికి మురికి,మురుగుగా మారి వ్యర్థాలు నిల్వ ఉండడంతో ఈగలు,దోమలు ప్రభాలుతున్నాయి. గ్రామంలో డ్రైనేజీ నిండి చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి. పలుమార్లు పాలన అధికారికి ఫిర్యాదు చేసిన తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్న అధికారులు స్పందించి గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించి ప్రజలను రోగాల బారినా పడకుండా కాపాడాలని గ్రామ ప్రజలను కోరారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలి

### రాజిపల్లికొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్( ప్రజాజ్యోతి )ఏప్రిల్ 18,
కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మెదక్ మండలం రాజిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొనుగోలు కేంద్రాల వసతుల పై ఆరా తీశారు. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కాంటాలు, తేమ యంత్రాలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు ఉన్నాయా లేవా అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆరా తీశారు. అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి . రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నాయకులు చౌదరి శ్రీనివాస్, నాగరాజు, రాములు తదితరులు ఉన్నారు.




## అన్నదాతల.. వరిగోస

### 1,50,000రూ పంట నష్టం

### రైతు శ్రీశైలం యాదవ్ ఆవేదన

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) : అన్నదాతలపై ప్రకృతి కన్నెరాజేసి కంట కన్నీరు పెట్టిస్తుంది. మొన్నటివరకు వరి పంటకు నీరందక భూగర్భ జలాలు అడుగంటిపోయి



పంట పశువులకు మేతగా మారింది. ప్రస్తుతానికి అకాల వర్షం పంటను నేలకోర్చి మరో మారు అన్నదాతలు వరి'గోస పడేలా చేస్తుంది. ఆరుగాలం కష్టించి వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేతికందే సమయంలో ప్రకృతి ఆగ్రహానికి గురై వరి నే ల పా ల వు తుం ది. గురువారం సాయంత్రం కురిసిన ఈదురు గాలి వడగండ్ల వానతో మండల వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అన్నదాతలకు తీరని పంట నష్టం మిగిల్చింది. మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామానికి చెందిన పాండారి శ్రీశైలం యాదవ్ రెండున్నర ఎకరాల వరి పంట వడగండ్ల వర్షానికి నేలపాలైంది. ఆరు నెలలుగా చెమట చిందించి, రాత్రింబవళ్లు కంటి నిండా కునుకు లేకుండా పంట సాగు చేస్తే చేతికొస్తుందన్న ఆశ నిరశగానే మిగిలిందని రైతన్న ఆవేదన వ్యక్తం చేశాడు. వడగండ్లతో కూడిన వర్షానికి పంట నేలరాలడంతో శోకించాడు. పంట విలువ సుమారు లక్ష 50 వేల రూపాయల నష్టం జరిగిందన్నాడు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరాడు.



## ఈ రోడ్లను త్రవ్వేసి రెండు సంవత్సరాలైంది

- త్రవ్వేశారు వదిలేశారు. సమస్యలను అనుభవిస్తుందేవరు?

వచ్చే సంవత్సరం వర్ష కాలము వరకైనా రోడ్ల నిర్మాణం పనులు పూర్తయ్యేనా?


- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రజలు
- ప్రజలకు ప్రయాణ సమస్యలు తప్పేనా?




**ముని పల్లి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** ముని 6 మండలములో గత అసెంబ్లీ ఎన్నికల కోడ్ ముందు నెలల కిందట మండలము లోని రోడ్లను పూర్తిగా త్రవ్వేశారు. త్రవ్వి రెండు సంవత్సరాలైంది. ఇప్పటి వరకు ఈ రోడ్లను బాగు చేయలేరు. కొత్త ప్రభుత్వం అధికారము లోనికి వచ్చిన తర్వాత రోడ్లు బాగు అవు తాయని మండల ప్రజలు నమ్మారు. కానీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. మండల పరిధి లో గల ముని పల్లి చౌ రస్తానుండి బు స్సా రెడ్డి పల్లి వరకు,తాటి పల్లి నుండి మక్తా క్యాసారము వరకు,కల్ల పల్లి బే లూ రు వరకు ముని పల్లి నుండి ఖమ్మం పల్లి వరకు చిన్న చెల్మెడబడపల్లి, పిల్లోడి వరకు,రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ రోడ్ల వెంటా ప్రజలు ప్రయాణించాలంటే జంకుతున్నారు. ప్రస్తుతము వేసవికాలం కొనసాగుతుంది వచ్చే నెల నుంచి వర్షాకాలము సీజను వస్తుంది. ఎప్పుడైనా ఎలా ప్రయాణము చేయాలని .మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కోడ్ మూలంగా మంజూరైన రోడ్లు పెండింగులో పడ్డాయని బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చెప్పింది. తర్వాత అధికారము లోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్లన్నీ పూర్తిగా బాగు చేస్తామని హడావుడిగా శంఖు స్థాపనలు కూడా చేయటం జరిగింది. అరి రోడ్ల పరిస్థితి ఏమైందని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రయాణ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మండలము లోని రోడ్లను పూర్తిగా బాగు చేయాలని ప్రజల ప్రయాణ సమయంలో ఎదుర్కొంటున్న ప్రమాద సమస్యలను తీర్చాలని స్థానిక ఎమ్మెల్యే ,రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలి

- పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి
- ఎకరానికి 25000 చెల్లించాలి - దెబ్బతిన్న పంటలను పరిశీలించాలి
- దిశా కమిటీ సభ్యులు బిజెపి వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు

**ధారూర్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి) :** వడగండ్ల వానకు వరి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గురువారం నాడు కురిసిన వడగండ్ల వర్షానికి వడ్లు రాలిపోయాయని వెంటనే రైతులకు పరిహారం అందించాలని దిశ కమిటీ సభ్యులు వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా దిశా కమిటీ సభ్యులు అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ.... పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని దెబ్బతిన్న పంటలను సంబంధిత అధికారులు పరిశీలించి నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. చేతికొచ్చిన వరి పంట వడగండ్ల వానకు పొలాల్లో రాలిపోవడం జరిగిందని రైతులకు రైతు భరోసా సమయానికి అందక నష్టపోయారని ఎకరానికి 45 బస్తాలు పండవలసిన వడ్లు ప్రస్తుతం పది బస్తాలు కూడా వస్తాయో రావో అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రపంచానికి అన్నం పెట్టే రైతులు ప్రస్తుతం అన్నమో రామచంద్ర అనే పరిస్థితి వచ్చిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వదిలిపెట్టి నష్టపోయిన మామిడి తోట్లు కూరగాయల తోటలను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు.వరి బోనస్ ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. మండలంలో సంబంధిత అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించాలని నివేదిక ను వెంటనే ప్రభుత్వానికి పంపించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మాజీ ప్రధాన కార్యదర్శి పండుగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్ మండల మాజీ అధ్యక్షులు రవీందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్,మండల బిజెపి అధ్యక్షులు రాజు నాయక్,తాజా మాజీ సర్పంచులు పరమేష్ యాదగిరి, అల్లాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పెంటప్ప, బాలప్ప, అంజిలప్ప, రాములు, రాజు, అంజిలప్ప, బాలప్ప, అనంతయ్య, గోపాల్, మహేష్, యాదప్ప, నారాయణ, ఆదర్శ్, ఆంజనేయులు, ప్రవీణ్, వెంకటప్ప, అనంతయ్య, రైతులు గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుంట్లూరు వ్యాస్ మోడల్ హైస్కూల్ గ్రాడ్యుయేషన్ ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** పెద్ద అంబర్పేట్ మున్సిపా లిటీ కుంట్లూరు కనకదుర్గా నగర్‌లోని వ్యాస్ మోడల్ హైస్కూల్;;గ్రాండ్ పేరెంట్స్ డే, గ్రాడ్యుయేషన్ డే వార్షికోత్సవ వేడుకలు కలిపి ఒకేసారి స్కూల్ ఆవరణలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రధానం చేశారు.చిన్నారులు ఆటలు పాట లతో అందర్నీ అలరించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా స్కూల్ వ్యవస్థాపకులు పడమటి సాయి రెడ్డి, కరస్పాండెంట్ పడమటి సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులతోపాటు అమ్మమ్మ తాతయ్యను గౌరవించేలా పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.వారి విలువను గుర్తించేలా అమ్మమ్మ తాతయ్య భౌతికంగా లేకపోయినా వారి గొప్పతనాన్ని పిల్లలు గుర్తించుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు కళా సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలన్నారు. వ్యాస్ మోడల్ హైస్కూల్‌లో కేవలం మార్కులు ఒక్కటే కాదని చక్కటి క్రమశిక్షణ కూడా నేర్పుతామన్నారు. సమాజంలో మంచి చెడులను చిన్నప్పటినుంచే తెలిపే బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. పాఠశాల నుండి దేశానికి అవసరమయ్యే వ్యక్తులు తయారవుతారన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆస్తులు, అంతస్తులు మనిషి జీవితాన్ని నిర్దేశించ లేవని, కేవలం చదువుతోనే మనిషి జీవితంలో వెలుగులు నిండుతాయని, తరగని ఆస్తి చదువు అన్నారు. చదువంటే కేవలం పుస్తక పరిజ్ఞానమే కాదు ఆటలు, క్రమశిక్షణ, మానవీయ, నైతిక విలువలు నేర్చుకోడమే అసలైన విద్య అన్నారు. పాఠశాల అనేది దేశ భవిష్యత్తును నిర్దేశించే స్థలం అన్నారు. చిన్నపిల్లలు టీవీలకు స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాలన్నారు.నాణ్యమైన విద్యను, విలువలతో కూడిన అభివృద్ధిని ప్రోత్సహిస్తూ ప్రతి అంశంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యా విలువలను పాటిస్తున్న విద్యాసంస్థగా తమ వ్యాస్ మోడల్ హైస్కూల్ ఉందన్నారు. చిన్నపిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే మా స్కూల్ యొక్క లక్ష్యం అన్నారు. చిన్నపిల్లలను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.మా స్కూల్లో ఉన్నతమైన విద్యతో పాటు చక్కటి క్రమశిక్షణతో కూడిన ఆటపాటలు పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. మంచి విద్యతో పాటు చక్కటి నడవడికను నేర్పుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పడమటి సత్యవాణి, ఇంచార్జ్ విశాఖ సంఘ్, టీచర్లు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పరిగిలో భారీ ర్యాలీ

- వక్ఫ్ సవరణ ముస్లింతో పాటు భవిష్యత్తులో ఇతర మైనారిటీ వర్గాలు కూడా ప్రభావితం
- బిఆర్ఎస్ నాయకులు మీర్ మీర్ మోహెమూద్ అలీ







**పరిగి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లో బోర్డు పిలుపు మేరకు పరిగి మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం ముస్లిం సోదరులు చేతులకు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలియజేశారు. శుక్రవారం నమాజ్ అనంతరం పట్టణ ముస్లింలు జామ మస్జిద్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిపిఎం నాయకులు వెంకటయ్య , ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద నాయక్ పాల్గొని వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు పలువురు మాట్లాడుతూ ముస్లింలకు వ్యతిరేకంగా ఈ బిల్లు తెచ్చారని అన్నారు. వక్ఫ్ అంటేనే తమ దృష్టిలో ప్రార్థన స్థలం అని దీనిపై కేంద్ర ప్రభుత్వం ముస్లింల హక్కులకు వ్యతిరేకంగా వ్యహరిస్తుందని అన్నారు. పార్లమెంటులో బిల్లుకు మద్దతు ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కు ముస్లింలు ఎన్నటికీ క్షమించరని అన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మోహెమూద్ అలీ మాట్లాడుతూ మాట్లాడుతూ మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లిమేతరుడిని సభ్యుడిగా ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కైన్సలర్ మీర్ తాహేర్ అలి, మస్జిద్ కమిటీ సదర్ మోయిజ్, సీనియర్ రిపోర్టర్ మీర్ యూసుఫ్ అలీ, సయ్యద్ అయ్యాబ్, సమీ పటేల్, అబ్దుల్ బషీర్, పాష సాబ్ పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాలు మీ అనుచరులవే...

## విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకో

ఎమ్మెల్యేకు కాంగ్రెస్ యువనేత యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న







**బాలానగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమం వచ్చిందంటే కాంగ్రెస్ నాయకులు ఎగేసుకుని వెళ్లి ఇండ్లు కట్టే వాళ్లపై ఫిర్యాదులు చేసి లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, లేదంటే కూల్చివేయిస్తున్నారని, ఇదంతా అధికారుల ప్రోద్బలంతో నడుస్తోందన్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలు అవాస్తవమని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేది స్వయంగా కూకట్ పల్లి ఎమ్మెల్యేనేనని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అనుచరుల అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేయడానికి వెళితే ఎమ్మెల్యే బతిమిలాడి వెనక్కు వచ్చేయమని ప్రాధేయపడటం సిగ్గుచేటు అన్నారు. బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అనుచరులైన సతీష్ అరోరా, డేవిడ్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిలు అక్రమ నిర్మాణాలను కడుతున్నారని, వాళ్లపై ఫిర్యాదులు వెళ్లేసరికి, పుండు మీద కారం చల్లినట్లు కాగానే అక్రమంగా నిర్మించిన భవనాలను అధికారులు సీజ్ చేస్తున్నారని, లేదంటే అడిగినంత లక్షల్లో డబ్బులు ఇవ్వాలని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారని, అధికారులు కూడా కుమ్మక్కై అయ్యారని లేనిపోని మాటలు ఎమ్మెల్యేకు చెప్పి ఎక్కించి, ఎమ్మెల్యేను ఉసిగొలిపారని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యేకు కూడా తెలుసు వీళ్ల అక్రమ నిర్మాణాలు, కాకపోతే ఏమీ చేయలేదని అని అన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నవాళ్లు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించింది మీరు కాదా..? ఇప్పుడు మీరు ఇలా అంటారని తెలిసే ఆనాడే మీ అనుచరులు నిర్మించే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేశాము. పేదవాళ్ళు రెండంతస్తులకు అనుమతులు తీసుకుని ఒక అంతస్తు ఎక్కువ వేస్తే అటువంటి వాళ్లను కూడా వదలకుండా మొత్తం భవనాన్ని సీజ్ చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నదానిలో ఎక్కడా నిజం లేదని అన్నారు. సతీష్ అరోరా పేదవాడా?...డేవిడ్ పేదవాడా...? పండాల సతీష్ గౌడ్ పేదవాడా...?ఆవుల రవీందర్ రెడ్డి పేదవాడా...?


1.బాలానగర్ కల్లు కాంపౌండ్ పక్కన అక్రమంగా నిర్మించిన భవనం ప్రస్తుతం సీజ్ అయింది. విలేఖరులు, అధికారులను చూసుకుంటానని రూ.7 లక్షలు తీసుకున్నాడు బిల్డర్ అవతారం ఎత్తిన ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఆయన మేన అల్లుడు సాయినాథ్ గౌడ్ ఎవరికి న్యాయం చేయకపోగా, జిహెచ్ఎంసి అధికారులు తిరిగి కూల్చివేతర చేపట్టారు. ఇక్కడ భవనం యజమాని వద్ద నుండి డబ్బులు బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ మరియు ఆయన మేన అల్లుడు కాదా...? ఇది మోసం కాదా...? 7 లక్షలు రూపాయలు అధికారులకు ఇస్తామని తీసుకున్నాడు, యజమాని పరిస్థితి ఏంటి.!

2. కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు డేవిడ్ సామాన్య కార్యకర్తగా ఉండి, బిల్డర్ అవతారం ఎత్తి బాలానగర్ డివిజన్ లోని ఫిరోజ్ గూడ పూల్ బాగ్ లో ఏకంగా రెండు భారీ భవనాలను అక్రమంగా నిర్మించాడు. అనుమతులు తీసుకుని ఒకరకమైతే అక్రమంగా అదనంగా మరో 4 అంతస్తులను నిర్మించాడు. డేవిడ్ పేదవాడా...? ఇతను అక్రమంగా నిర్మించిన ఈ రెండు భవనాలను కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేత కోసం బాలానగర్ పోలీసులకు ప్రొటెక్షన్ కోసం ఒక లేఖను కూడా పంపించడం జరిగింది. నువ్వు కాదా ఎమ్మెల్యే... కూల్చివేతలు చేపట్టకుండా అధికారులకు ఫోన్ చేసి ఆపిపించి మీరు కదా..? 3.బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మీ అండదండలు చూసుకునే కదా అనుమతులు ఒకల నిర్మాణం మరో రకం. అదనంగా మరో మూడు అంతస్తులను అక్రమంగా నిర్మించాడు. ఆవుల రవీందర్ రెడ్డి పేదవాడా...? జిహెచ్ఎంసి అనుమతులు ఒకలా నిర్మాణాలు మరొకలా ఉన్నాయి కాబట్టి ప్రజావానిలో ఫిర్యాదు చేశాము. అధికారం ఉన్న సమయంలో అధికారులు చర్యలు చేపట్టకపోతే కోర్టులో కేసును వేశాను. గర్వంగా చెప్పుకుంటున్నాను, అది నేనే అని. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను కచ్చితంగా కులగోట్టిస్తాం అని అన్నారు.

## స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలి

వ్యాపారులకు సూచనలు చేసిన పోలీస్ శాఖ



**తాండూర్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** తాండూర్ పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను అమర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ వ్యాపారులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి(ఐపీఎస్) తాండూర్ డీస్పీ బాల కృష్ణ రెడ్డి ల ఆదేశాల మేరకు తాండూర్లో అనేక వ్యాపార సముదాయాలు ఉండటంతో అనేక ప్రాంతాల నుండి జీవనోపాధి కోసం తాండూర్ ప్రాంతానికి రావడం అనేది ఎన్నో ఇండ్లుగా జరుగుతున్న విషయం కూడ అందరికీ తెలుసని గుర్తు చేశారు. ఈ మధ్య కాలంలో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో వ్యాపార సముదాయాలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి దొంగతనాలు,ఇతర నేరాలకు పాల్పడే అవకాశం ఉండడంతో అట్టి వ్యాపార సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తాండూర్ పట్టణ పోలీసుల ద్వారా అన్ని రకాల దుకాణాల దుకాణాలతో పాటు, వాణిజ వ్యాపార సంస్థలకు కూడా లిఖితపూర్వకమైన నోటీసులను అందజేశామన్నారు. తాండూర్ పట్టణంలోని ఫంక్షన్ హాల్స్, పెట్రోల్ బంకులు, కల్లు దుకాణాలు, వైన్ షాపులు, ప్రైవేట్ స్కూల్స్, కళాశాలలు, ఆసుపత్రులు, ఇతర వాణిజ్య సముదాయాల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని గుర్తు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాల నియాత్రణ, నేరస్తులను పట్టుకోవడంలో కూడా పోలీసులకు దోహదం చేస్తాయని చెప్పారు. అందువల్ల ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## సయ్యద్ అలీపూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక గ్రామ ప్రజల అవస్థలు

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్




**మోమిన్ పెట్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** సైదుల పూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక 10 రోజులు గడుస్తుందని నీరు లేక గ్రామంలో ప్రజలు అవస్థలు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్ అన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూమండల పరిధిలోని సయ్యద్ అలీపూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఆయన అన్నారు పది రోజుల నుంచి నీళ్లు రాకపోవడం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు వేసవికాలం మిషిని భగీరథ నీళ్లు రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు గ్రామంలో నీళ్లు లేక ప్రజలు అల్లాడిపోతున్నారు పశువులకు మనుషులకు నీళ్లు లేక నానా అవస్థలు పడుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. మిషన్ భగీరథ అధికారులు నిద్రావస్థలో ఉన్నారేమో అని ఆయన అన్నారు అధికారులు మంచినీటి సమస్య లేకుండా చూడాలని అధికారులు మెడిసిన్ భగీరథ ఏఈలకు డీలకు సూచనలు ఇచ్చినప్పటికీ గ్రామంలో పది రోజుల నుంచి నీళ్లు రాక నాన్న అవస్థలు పడుతున్న అధికారులు ఏమాత్రం గ్రామం వైపు చూడడం లేదని పట్టించుకోవడంలేదని గ్రామస్తులు డిమాండ్ చేశారు సంబంధిత అధికారులు పట్టించుకోని మా గ్రామానికి నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## గుడ్ ఫ్రైడే పర్వదినం సందర్భంగా క్రాస్ ర్యాలీ నిర్వహించిన సనత్ నగర్ క్రిస్టియన్ యూత్



**బాలానగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** గుడ్ ఫ్రైడేను పురసరించుకొని శుక్రవారం సనత్ నగర్ లో క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సనత్ నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రాస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ పాస్టర్ రేవ్. ఎ. శ్రీనివాస్ దైవ పార్థనాల నడుమ కార్యక్రమం ప్రారంభమైంది. గుడ్ ఫ్రైడే సందర్భంగా మానవాళి మనుగడ కోసం క్రీస్తు శిలువ మరణం పొందిన రోజును పురస్కరించుకుని క్రీస్తు శ్రమ, కష్టాలను గుర్తుకు తెచ్చుకుని ప్రార్థనలు నిర్వహించి యేసుక్రీస్తు స్మరించుకున్నారు. యేసుక్రీస్తు తెలిపిన ప్రేమ, దయ, జాలి, కృప, కరుణ యేసుక్రీస్తు మానవాళికి అందించిన సందేశాలుగా పాస్టర్ రేవ్. శ్రీనివాస్ పేర్కొన్నారు. మానవాళి మనుగడ కోసం యేసుక్రీస్తు సిలువ మరణం పొంది తిరిగి లేచిన కథాంశంతో నిర్వహించిన క్రాస్ ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. స్థానిక ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సనత్ నగర్ పురవీధుల మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ లోని మెథడిస్ట్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, సిఎస్ఐ చర్చ్, ఇండిపెండెంట్ యునైటెడ్ చర్చ్, సియన్ చర్చ్, బెతేల్ ప్రేయర్ హౌస్ సంఘ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పాస్టర్. కెజె క్లైమెంట్, ఎం. గెర్షోన్ ప్రకాష్, జోవార్ కెన్నెడీ, రాజగోపాల్, కె.సి. నిస్సి జోష్వా, కె. సనీల్, రాజ్ గోపాల్, బిజి విలియం తదితరుల పర్యవేక్షణలో కొనసాగింది.

## నివాసాల మధ్య డ్రైనేజీ పొంగి పొర్లుతుండడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు

- డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి
- ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో డ్రైనేజీ సమస్య తీవ్రతరం కావడంతో స్థానికులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ తో కలిసి ఆయన గౌతమ్ నగర్ లో పర్యటించారు. ఓల్డ్ ఏర్పోర్ట్ రోడ్డు లోని మస్జీద్ వద్ద, నివాసాల మధ్య నిత్యం డ్రైనేజీ వ్యవస్థ పొంగుతుండడంతో పాదచారులకు మసీదుకు వచ్చేవాళ్ళకు ఇబ్బంది తలెత్తుతుందని సమస్యని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకొని వచ్చారు. అక్కడ ఉన్న అధికారి హెచ్ ఎం ఎస్ డబ్ల్యూ ఎస్ ఎస్ఎస్ బి మేనేజర్ అనిల్ కుమార్ తో కలిసి సమస్య ను పరిశీలించిన తర్వాత మ్యానువల్స్ కనబడటం లేదని గుర్తించారు. మ్యాన్ హోల్స్ సమస్యని గుర్తించి అతి త్వరగా సమస్యను పరిష్కరించి డ్రైనేజీ పొంగకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. అదేవిధంగా అవసరమైతే నూతన డ్రైనేజీ వ్యవస్థ కొరకు అంచనాలు కూడా తయారు చేయమని ఆదేశించారు. కార్యక్రమంలో మస్జిద్ ప్రెసిడెంట్ ఎండీ మసూద్, సలవుద్దీన్, నషూ ఖాన్, అబ్దుల్ మాలిక్, జాఫర్, అహ్మద్, రహీమ్, సద్దాం, కైసర్ ,నిజాం, అయుబ్ పాల్గొన్నారు

## పార్టీ సభ్యత్వంపై శ్రేణులు దృష్టి పెట్టాలి

- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహ్ములు



**మొయినాబాద్: ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** తెలుగుదేశం పార్టీని తెలంగాణలో అభివృద్ధి చేయాలంటే ప్రధానమైనది సభ్యత్వం.. ఈ విషయంలో పార్టీ శ్రేణులు దృష్టి పెట్టి అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయించాలని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి,టీడీపీ పొలిట్బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహ్మలు సూచించారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు అందరూ కష్టపడి పనిచేయాలని సూచిం చారు. సభ్యత్వ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పనిచేయాలని స్పష్టం చేశారు. సభ్యత్వాలు పెంచితేనే పార్టీ బలోపేతానికి అవకాశం ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరూ గమనించాలని కూడా చెప్పారు. ఈకార్యక్రమంలో పార్టీ మాజీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు కేతన్రావు, ప్రదాన కార్యదర్శి గూడెపు రాఘవులు, మండల పార్టీ అద్యక్షుడు ఎల్గని యాదయ్య గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా నూతన వస్త్రాలంకరణ వేడుకలు

- చిన్నారులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధులు




**తాండూర్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ళ ప్రదీప్ రెడ్డి, జయశ్రీ దంపతుల ముద్దుల కూతుళ్ళు సాయి ప్రార్థన, సాయి ప్రణవిల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు పంజుల విఠల్ రెడ్డి, సిటీ కేబుల్ ఎండి నర్సింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి గౌడి మంజుల, మాజీ వైస్ ఎంపీపీ స్వరూప రెడ్డి,స్థానిక రాజకీయ నాయకులు శ్రీనివాస్ చారి, రామలింగారెడ్డి, అంతారం మాజీ సర్పంచ్ రాములు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ఉమాశంకర్, తలారి యాదప్ప, శ్రీరామ్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తాండూరు బ్రాంచ్ మేనేజర్ ఏ కృష్ణమాచారి, జ్యోతి, జైపాల్ రెడ్డి,పాండురంగారెడ్డి, మధుసూదన్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, రంగారెడ్డి, వెంకట్ రెడ్డి, రాకేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి విక్రమ్,లు పాల్గొని చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అలాగే గ్రామస్తులు బంధువులు పలువురు ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి)

శుక్రవారం రోజు జగిత్యాలలోని ఎమ్మెల్యే భవనం లో డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి గతంలో 2004 లో విశ్వకర్మలు కుటీర పరిశ్రమలకు గుర్తించి విద్యుత్ సబ్సిడీ 4 వ కెటగిరి



వర్తింపజేయడం జరిగింది అందుకుగాను 5 హెచ్పి విద్యుత్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది ఆధునిక యంత్రాలు పెరిగే సరికి మళ్ళీ 2013లో 5 హెచ్పి నుండి 10 హెచ్పి వరకు పరిమిత యూనిట్ల వరకు 4 రూపాయలకే సవరించడం జరిగింది ఇప్పుడున్న పరిస్థితుల్లో కొత్త కొత్త పరికరాలు రావడంతో మళ్లీ 10 హెచ్పి నుండి 25 హెచ్పి వరకు సవరించి యూనిటుకు 4 రూపాయల చొప్పున ఉంచడం జరిగింది కావున విశ్వకర్మలను గుర్తించి 25 హెచ్పి ల వరకు సబ్సిడీ ఇచ్చినందుకు గాను ఎమ్మెల్యే ని మన అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ సభ్యులు అందరూ కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని శాలువాతో సన్మానించడం జరిగింది అలాగే విద్యుత్ అధికారులతో చర్చించి వృత్తి పనుల కోసం కిరాయి తీసుకున్న విశ్వకర్మలకు కూడా మీటర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ఈ సబ్సిడీ చెందాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది అలాగే ముఖ్యమంత్రి కి విశ్వకర్మియా కార్పొరేషన్ ఏర్పాటు చేసి పరిశ్రమల శాఖను అనుసంధానం చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్ ఉపాధ్యక్షులు గాజోజు సంతోష్ కుమార్, పొన్నగంటి రంజిత్ సహ కార్యదర్శి శివనూరు రాకేష్ యూత్ కన్వీనర్ కోరుగంటి సాయికృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మల్టిపార్పస్ విధానాన్ని రద్దు చేయాలి

## జిల్లా కారోబార్ల సంఘం జిల్లా అధ్యక్షులు గంగామల్లయ్య ప్రధానకార్యదర్శి ఆకుల కిరణ్ రెడ్డి

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి):

గత ప్రభుత్వం తీసికొచ్చిన 51జిఓ మల్టిపార్పస్ విధానం వలన ఏ కేటగిరి వాళ్ళను ఆ కేటగిరి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముందుగా రఘునాదపల్లి





మండలం మేకలగట్టు గ్రామ కారోబార్ నాగరాజు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పెన్ను పట్టిన వ్యక్తిని కరెంట్ పోల్ ఎక్కించి బల్బులు పెట్టించటం చాలా బాధాకరం వారి కుటుంబానికి తీరని లోటు మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరుగకుండా మల్టిపార్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరటం జరిగింది గతం లో ఏ ఏ హోదా లో ఉందో దాని ప్రకారం అనుకూల నిర్ణయం తీసికోవాలని ఉత్తర్వులు జారీ చేయాలి ఈ జిఓ వలన ఎందరో ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకొని 20 లక్షలు ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే మా చిన్న ఉద్యోగులపై సానుకూల నిర్ణయం తీసికొని మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు .ఈ సమావేశంలో జిల్లా నాయకులు గంగ మల్లయ్య, ఆకుల కిరణ్ రెడ్డి,పోతు సురేష్, ఊరుమడ్ల ప్రశాంత్, భరణి,గంగాధర్,మల్లేశం, రాములు, రాకేష్, సుధాకర్,అనిల్,మహేష్, శ్రీకాంత్, గంగారెడ్డి, రమేష్,అజిజ్,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా మూల నక్షత్రం పూజలు

జగిత్యాల అర్బన్, ఏప్రిల్ 18 , (ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లాలోని మాల్యాల మండలం నూకపెల్లి హౌసింగ్ అర్బన్ కాలనీలో కొలువై ఉన్న చదువుల తల్లి ధ్యాన గ్యాన విద్య సరస్వతి దేవి ఆలయంలో ప్రతినెలా జరిగే మూల







నక్షత్రం సందర్భంగా ఆలయంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు ఈ పూజల్లో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలోని అర్చకులు కేతరాజు లక్ష్మి నరసింహా శర్మ ఆధ్వర్యంలో భక్తులచే విశేషంగా హోమం నిర్వహించారు తదుపరి. చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాన్ని,అన్నప్రాసన వేడుకలను నిర్వహించారు విశేష కార్యక్రమల అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు ఈ మూల నక్షత్రం సందర్భంగా విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమాలలో ఆలయ అర్చకుల తో పాటు ఆలయ కమిటీ, 400 మంది భక్తులకు పైగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో వైద్య సహాయం

రామగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం, లద్నపూర్ గ్రామానికి చెందిన దాసరి ఓదెలుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1,30,000 విలువైన ఎల్ఓసీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయబడింది. ప్రస్తుతం ఓదెలు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సహాయకులు ఓదలు కుటుంబ సభ్యులకు ఎల్ఓసి ధ్రువీకరణ పత్రం అందజేశారు. వైద్య సహాయం అందించినందుకు దాసరి ఓదెలు కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియతంగా నిరసన

కోరుట్ల, ఏప్రిల్ 18 ప్రజజ్యోతి ప్రతినిధి

కోరుట్ల లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు శుక్రవారం




జుమా ప్రత్యేక నమాజు అనంతరం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డ్ పిలుపు మేరకు శుక్రవారం అన్ని ప్రార్థన మందిరల వద్ద నల్ల రిబ్బన్‌లు ధరించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియతంగా నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లులు ఉపసంహరించకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మత పెద్దలు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదం తెలుపడం దుర్మార్గమని విమర్శించారు. వక్ఫ్ కు ఇచ్చిన భూములు మసీదులకు,దర్గాలకు,అషుర్ ఖానాలకూ, స్మశానాల నిర్మాణ కోసం, మతపరమైన, ధర్మిక కార్యక్రమాల కోసం తమ పూర్వికులు భూములను దానం చేశారన్నారు. తమ పూర్వికులు దానం చేసిన భూములపై ఎవరికి హక్కు ఉండదని అది దేవుని పేరుతో ఉన్న ఆస్తి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని






పక్షంలో పెద్ద ఎత్తున శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో మౌలానా మజర్ ఖస్మి,అజరోద్దిన్, నయిముద్దీన్, ఇలియస్, అక్బర్, రిజ్వాన్,అక్రమ్,సోగ్రాభి,నయిామ్,షాహీం, జాకీ,హమీద్, మైనార్టీ నాయకులు, వివిధ మసీదుల కమిటీ సభ్యులు,మౌలానాలు, మౌజన్లు, ఇమామ్స్,మత గురువులు,మత పెద్దలు, ముస్లిం యువత తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో పాలకులు రైతుల గురించి కనీసం పట్టించుకోలేదు

### కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పూర్తిగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో వడ్ల కొనుగోళ్ళు

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నూతన సంఘ



భవనం,గోదాము లను ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్-ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పొనుగోటి శ్రీనివాస్, మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నూతన సంఘ భవనం గోదాము ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని, వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,తాలు తప్ప పేరిట ఎటువంటి కటింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని,గత ప్రభుత్వంలో పాలకులు రైతుల గురించి కనీసం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పూర్తిగా



జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో వడ్ల కొనుగోళ్ళు కొనసాగించడం జరుగుతుందని, ఎవరికైనా 2 లక్షల రూపాయలు రుణ మాఫీ కాలేదో వారు అధైర్య పడాల్సిన అవసరం లేదని,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేస్తామని,అదే విధంగా అర్హులైన పేదవారికె ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయండి

### - రామగిరిలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశం

### - మండల అధ్యక్షుడు రవీందర్

రామగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):

బీఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేయాలని మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్ తెలిపారు. శుక్రవారం రామగిరి సెంటినరీ కాలనీలోని విన్నీ బాంకెట్ హాల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించేందుకు మంథని నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మార్గదర్శకత్వంలో రామగిరి మండలంలో ఈ సన్నాహక సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. సభ విజయవంతం కావాలంటే ప్రతి గ్రామంలో కార్యాచరణ ప్రారంభించాలని, నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యువజన నేతలు అందరూ సమిష్టిగా ముందుకు రావాలన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు గుర్తు చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కమన్పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, సిద్దనరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాపరబోయిన భాస్కర్, మాజీ సర్పంచ్ జగన్నాథం హరీష్ నాయకులు



మ్యాదరబోయిన కుమార్ యాదవ్, దుబ్బాక సత్య రెడ్డి, రొడ్డ శ్రీనివాస్, బుర్ర శంకర్ గౌడ్, ఆసం తిరుపతి, వేగోళపు మల్లయ్య గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో వడ్ల కటింగ్‌తో రైతులకు తీవ్ర నష్టం జరిగింది

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె, గొల్లపల్లి, సాంబయ్య పల్లి, ఐతరాజు పల్లి, భూపతిపూర్, గర్రెపల్లి, బొంతకుంటపల్లి, నరసయ్య పల్లి, నీరుకుల్ల, గట్టేపల్లి, కదంబాపూర్, తొగర్రాయి గ్రామాల్లో శుక్రవారం సింగిల్ విండో, ఐకెపి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలిచినాక మాటకు కట్టుబడి ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని చెప్పారు. సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే గారు చెప్పారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల 15 లక్షల రూపాయల బోనస్ ను రైతులు పొందారని చెప్పారు. అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న వడ్లను కూడా కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు. సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లకు గాను రూ. 1.52 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు, కోట వీణ రామ్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, డిపిఎం నాగేశ్వర్ రావు, ఏపిఎం లు శ్రీనివాస్ గీత సింగిల్ విండో సీఈవోలు బొంగోని శంకర్ బూరుగు సంతోష్ మహమ్మద్ నబియోధిన్ అధికారులు కాంగ్రెస్ నాయకులు పన్నాల రాములు, కళ్ళేపల్లి జానీ, తిరుమల్ రావు, గుజ్జెట్టి వెంకన్న, బండారి రమేష్, బక్కయ్య, రాజి రెడ్డి, తిరుపతి రెడ్డి, పులి వెంకటేషం, బొజ్జ అజయ్, చంద్రయ్య,మురళి,విజేందర్, ఆర్నకొండ సాగర్, గడ్డం అనిల్, పోచంపల్లి రాజు, రమేష్, సతీష్, సంపత్ రావు, రాజు, సందీప్, చక్రధర్, సతీష్, రాజన్న, శ్రీనివాస్ రావు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి)

ఈ నెలలో తేదీ 24-04-25, గురువారం నాడు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆరాధనా మహోత్సవము పురస్కరించుకొని వీధులలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఎండ మరియు వర్షం నుండి రక్షణగా ఉపయోగపడేలా శుక్రవారం రోజున పెద్ద,చిన్న గొడుగుల పంపిణీ చేశారు. సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ మాట్లాడుతూ భక్తులందరి సహకారంతో ఇట్టి గొడుగుల పంపిణీ సేవతో పాటు , అలాగే వివిధ దీనజన సేవలు నిర్వహిస్తామని ముఖ్యంగా2



నెలల పాటు ఈ వేసవి కాలానికి ప్రతిరోజు ఉచితంగా మినరల్ వాటర్ అందించడం జరుగుతుందని, చెప్పులు , తల టోపీలు , బట్టర్ మిల్క్ వంటి తదితర వాటి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు , ఇట్టి అన్ని సేవలకు సహకరిస్తున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి సేవలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, తాటిపర్తి దశరథ రెడ్డి , గుండ రాజశేఖర్ , పిప్పరి రాజేందర్ , గణపతి నరేందర్ రాజు , మహంకాళి మహేష్ మరియు మహిళా సభ్యులు బట్టు శ్రీలత, తాటిపర్తి స్వప్న, గుండ అర్చన, జక్కం సరిత, సామ రజిత, పూటూరి నాగరాణి, బట్టు సాధన , మార విజయలక్ష్మి, బట్టు దీప, బట్టు ఆనంద వర్ధిని తదితరులు పాల్గొనడం జరిగింది.

## బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు.. పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు

### ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు

ఇల్లందకుంట,ఏప్రిల్18 ( ప్రజాజ్యోతి ):

ఇల్లందకుంట అపర భద్రాద్రి పేరుపొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవాంఛనీయ సంఘటనలు ఏర్పడకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఇల్లందకుంట





ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి, రూరల్ సీఐ కిషోర్ ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్, వీణవంక ఎస్ఐ తోట తిరుపతి అధికారులను మర్యాద పూర్వకంగా కలిసి వారికి స్వామి వారి ప్రసాదం మెమొంటో కళ్యాణం అక్షింతలు అందించి వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.. అనంతరం రామారావు మాట్లాడుతూ, 13 రోజులపాటు సాగిన బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ అందించిన సేవలు అభినందనీయమని వారిని ఈ సందర్భంగా కలుసుకొని చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోధర్మకర్తలు. పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,కిషన్ రెడ్డి, ,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు, లావణ్య శ్రీనివాస్ ,నారాయణ రెడ్డి,రాజేందర్, మల్లేష్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసి చైర్ పర్సన్

జమ్మికుంట, ఏప్రిల్18( ప్రజాజ్యోతి ):


కమలాపూర్ మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాజరైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి




పద్మశ్రీ అవార్డు అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపి, తన అలుపెరుగని పోరాటంతో ఎస్సీ వర్గీకరణ కు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల క్రితం రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి మాదిగ జాతికి విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని ఊరు ఊరుణ వాడ వాడన తిరిగి సైకిల్ యాత్రల పాదయాత్రలు చేసి దళిత బిడ్డలకు జరుగుతున్న అన్యాయాన్ని అర్థమయ్యే విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లి నేడు ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన మందకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముదుసు ఓదెలును పరామర్శించిన తిరుపతి యాదవ్

రామగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :



రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ముదుసు ఓదెలు అనారోగ్యంతో బాధపడుతుండగా, శుక్రవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఓదెలు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత వనం.రామచందర్ రావు తో పాటు మాజీ సర్పంచ్‌లు ఏల్లె రామ్మూర్తి, ఎరుకల బాపురావు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన గుమ్మడి

ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి : రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కలిశారు. సీతారామ ప్రాజెక్టు



నీళ్లను ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు ఇవ్వాలని, ఇల్లందు అఖిలపక్ష నేతలు అధికారులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడాలని కోరారు. స్పందించిన మంత్రి త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి తమను కూడా ఆహ్వానిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గోపగాని శంకర్ రావు, బండారు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మసీదుల్లో ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి మసీదుల వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం లు మాట్లాడుతూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనలతో వక్ఫ్






సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు ముస్లిం కమిటీల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మత పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ను కలిసిన రజాక్

సత్తుపల్లి ఏప్రిల్18 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని కిష్టారం ఓసి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు ను కలిసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కిష్టారం ఓసి ఉద్యోగుల పలు సమస్యలపై పిఓ తో శుక్రవారం చర్చించారు. కిష్టారం



ఓసి లో మాన్ పవర్ సర్దుబాటు చేయడంతో పాటుగా ముఖ్యంగా టెక్నీషియన్స్,ఫిట్టర్లు, ఎలక్ట్రిషన్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగుల పలు సమస్యలు మరియు ఓసి లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఏర్పాటుచేసిన క్యాంటీన్, రెస్ట్ హాల్ లో సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. క్యాంటీన్ లో ఉద్యోగులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు సానుకూలంగా స్పందించి, సాధ్యమైనంత తొందరలో సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతి కుమార్,నాగ ప్రకాష్, నాయకులు హేమంత్, దొంతిమళ్ల శ్రీనివాస్, అఫ్రోజ్, నజీర్,కోటి,మురళి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి : మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా





నిర్వహించారు. మండలం లోని చెరువుమాధారం లో పాతిమా మాతా దేవాలయం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. నందిగామ జానీ అనే భక్తుడు ఏసు ప్రభువు వేష ధారణ లో విశేషంగా ఆకట్టుకున్నాడు. ఏసు ప్రభువు ఆనాడు పడ్డ కష్టాలను కళ్లకు కట్టినట్లుగా చూపించారు. ఈ కార్యక్రమంలో విచారణ పాధర్ తొండల ఫ్రాన్సిస్, పాధర్ బొల్లికొండ జయరాజు, సంఘః పెద్దలు సూరేపల్లి వేణునాధం, నందిగామ సత్యం, సూరేపల్లి ప్రసాద్, నందిగామ రవి, గట్టిగుండ్ల రవి తదితరులు పాల్గొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఈత.. జర జాగ్రత్త!

-ఉత్సాహం చాటున పొంచి ఉన్న ప్రమాదం

-చిన్నారులు, యువకులకు అవగాహన తప్పనిసరి!

-అలర్ట్ గా ఉండాలని పోలీస్ శాఖ సూచన



**వేసవిలో స్విమ్మింగ్ పూల్ లు, చెరువులు, నీటి కుంటలు, వాగులు, కెనాల్, వంకల్లో పిల్లలు ఈత కొట్టుతుండడం సహజం. చిన్నారుల నుండి యువకులు, పెద్దల దాకా సంతోషంగా కేరింతలు కొడుతూ ఈదేస్తుంటారు. వీరిలో తాపం తీర్చుకోవడానికి కొందరు సరదా కోసం ఇంకొందరు ఈత నేర్చుకోవడానికి మరికొందరు వెళుతుంటారు. అయితే సరదా మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించకుండా నీటిలో దిగడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా ఎంతోమంది వారి విలువైన జీవితాలు నీటిలో కలిసిపోతూ వారి తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలకు నీటి పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన జాగ్రత్తలతోనే ఈతకు వెళ్లేలా చూడాల్సి ఉంటుంది. నీటి లోతు తెలియకుండా వాగులు, వంకలు, చెరువుల్లో దిగకుండా చూసుకోవాలి. అప్పుడే ఈత విషాదం కాకుండా సరదా అవుతుంది. వేసవికాలంలో సరదా కోసం ఈతకు వెళ్లడంతో తల్లిదండ్రులకు గుండె కోతగా మారుతుంది.**

ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి : ఈ వేసవి కాలంలోనే పదుల సంఖ్యలో చిన్నారులు, యువత సరదాగా ఈత కోసం వెళ్లి నదులు, చెరువులు, కెనాల్, బావుల్లో జలసమాధి అవుతున్న ఘటనలు లేకపోలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలకంటే అధికంగా నమోదు కావడం, వేసవి సెలవులు రావడంతో సేద తీరేందుకు యువత, చిన్నారులు నది తీర ప్రాంతాలు, చెరువులు, కెనాల్, బావుల వైపు ఈత కోసం వెళ్తుంటారు. ఈతకు వెళ్లే వారందరికీ తాము వెళ్లే జలాశయం, వాగులు, వంకలు, కెనాల్, చెరువులు, కాలువలలో ఉండే బండరాళ్లు లోతైన నూతులు తెలియకపోవటం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఇక తల్లిదండ్రులకు నీటిగా గండాలు నిద్ర లేకుండా చేస్తున్నాయి.

### క్షణకాలంలో ..

ఈత విషయంలో క్షణకాలంలో ప్రాణాలు కోల్పోతుంటారు. చాలా ప్రమాదాల్లో బాధితుడి ప్రాణాలు కాపాడడానికి కొంత సమయం ఉంటుంది. దీనిని వైద్య పరిభాషలో గోల్డెన్ అవర్ అంటారు. కానీ నీటిలో మునిగిపోతున్న వారికి ఈ అవకాశం లేదు. నీటిలో మునిగిన వ్యక్తి 2, 3 నిమిషాల కంటే ఎక్కువ సేపు గాలి పీల్చుకోకుండా ఉండలేడు. ఈలోపు ప్రాణాలు కాపాడుకునేందుకు మూడుసార్లు పైకి లేస్తాడని ఇలా జరిగే సమయంలోనే ఎవరైనా గుర్తించి కాపాడితే బయటపడతాడని ఆ తర్వాత



బయటకు తీసిన ప్రాణాలు మిగిలే అవకాశాలు తక్కువని వైద్యులు చెబుతున్నారు.

### అప్రమత్తత అవసరం ..

వేసవి మొదలైందంటే చాలు పాఠశాల విద్యార్థులకు ఒంటి పూట బడులు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం నుండి ఖాళీగా ఉండే పిల్లలు దగ్గర లోని చెరువులు, వాగులు, వంకలు, కెనాల్, బావుల వద్దకు ఈతకు వెళ్తుంటారు. వీరిలో చాలామంది వారికి ఈత రాకపోయినా స్నేహితులు దిగారనో.. ఏమీ కాదన్నా ధీమాతోనే నీటిలో దిగుతుంటారు. ఇవే ప్రమాదాలకు కారణమవుతుంటాయి. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలపై నిఘా వేసి ఉంచాలి. ఈత వచ్చిన వారితోనే పిల్లలను పంపించాలి. తప్పనిసరిగా ట్యూబ్ లు, లైఫ్ జాకెట్లు, సేఫ్టీ రింగ్ లు దరించేలా చూడాలి. ఫిట్స్ ఉన్న పిల్లలను సాధ్యమైనంత వరకు నీటి వద్దకు పంపించవద్దు.

### జాగ్రత్తలు ఇలా...

నిపుణులైనా శిక్షకుల వద్ద అన్ని సౌకర్యాలు ఉన్న స్విమ్మింగ్ పూల్ లో ఈత నేర్పించాలి. చిన్నారులను స్విమ్మింగ్ పూల్ వద్ద ఒంటరిగా వదిలి ఉండకూడదు. సేఫ్టీ రింగ్స్, రోప్ అందుబాటులో ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఫిట్స్, గుండె జబ్బులు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈతకు వెళ్ళరాదు. వాంతులు, జ్వరం వంటివి ఉన్నప్పుడు స్విమ్మింగ్ చేయకూడదు. పురాతన బావులు, చెరువుల్లో కర్రలు, రాళ్లు ఉంటాయి. తొందరపడి దూకితే అవి పొడుచుకొని మృత్యువాత పడే అవకాశం ఉంది. సెలవులు ముగిసే వరకు పిల్లలను ఒక కంట కనిపెట్టడం మంచిది. పిల్లలు పోటీలు పడి కాలువలు, బావుల్లో దూకడం, ఒకరినొకరు నీటిలో ముంచుకోవడం, దాగుడుమూతలు ఆడడం వంటివి చేయకుండా చూసుకోవాలి. నీటి ప్రవాహం అధికంగా ఉన్న చోట ఈత కొట్టరాదు. నడుము లోతు నీరు ఉండి ప్రవాహం లేని చోట మాత్రమే నేర్చుకోవాలి. ఈత కొట్టే సమయంలో వర్షం పడితే బయటకు రావాలి.

**ఈత సరదా విషాదం కాకూడదు**
**ఎన్. చంద్రభాను, డిఎస్పి, ఇల్లందు**

వేసవికాలం పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి. ఈత సరదా కుటుంబాలలో విషాదం కాకూడదు. పిల్లలు ఎండ వేడి నుండి సేద తీరేందుకు ఈత కొరకు జలాశయాలు, చెరువులు, కాలువలు,



కుంటలు, కెనాల్, వాగుల వద్దకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదాలను గుర్తించి తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ఒకరికి ఈత రాకపోయిన వారు నీటిలో మునిగిపోతుంటే మిగిలిన వారు సైతం నీటిలోకి వెళ్లే అవకాశం ఉంటుంది. ఈతరాని వారు తల్లిదండ్రుల సమక్షంలోనే నేర్చుకోవాలి. ఏది ఏమైనా వేసవికాలం పూర్తి అయ్యేంత వరకు పిల్లల పట్ల జాగ్రత్తలు వహించడం తప్పనిసరి.

# జిల్లాలో జలగం పేరే ఓ బ్రాండ్

- **పనిచేసే నాయకుడికి.. పదవితో పనిలేదు**
- **జలగం సేవలు.. నిరంతరం**
- **ఘనంగా జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలు**

అశ్వారావుపేట, ఏప్రిల్18, ప్రజాజ్యోతి : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జలగం వెంకట్రావు పేరే ఓ బ్రాండ్ అని ,



ప్రజలకు ఆయన చేసిన సేవలు నిరంతరంగా ఉపయోగపడుతున్నాయని, అభివృద్ధి చేయడంలో జలగం ప్రత్యేకమని నిరంతరం జలగం కుటుంబ సేవలు ప్రజలకు చేరుతూనే ఉంటాయని జలగం యువసేన నాయకులు చిక్కం గోపాలకృష్ణ అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు జలగం వెంకట్రావు జన్మదినం సందర్భంగా జలగం యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అమ్మ సేవాసదనంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించి అక్కడే జలగం అభిమానులు, బిజెపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి, కొత్తగూడెం నియోజకవర్గాలకు శాసనసభ్యులుగా పనిచేసిన జలగం వెంకట్రావు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు ఆశించి అభివృద్ధి ఫలాలు అందించారని ఇప్పుడు అవి ప్రజలకు అందుతున్నాయన్నారు. జిల్లాలో ఇప్పటికీ మారుమూల పల్లెల్లో సైతం ఆపద వస్తే ఆదుకునే



వ్యక్తిత్వం జలగం కుటుంబనిదని ఎప్పటికీ నిరంతరంగా జలగం సేవలు ప్రజలకు అందుతూనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మోహన్ రావు, ఫకీర్, నాయుడు శ్రీను, మూర్తి, రాజు సాత్విక్ , భార్గవ్, బిజెపి సీనియర్ నాయకులు మెట్ట వెంకటేష్ , ఎస్వీటి కొండ రాయుడు ఆంజనేయులు పమిడి లక్ష్మణరావు, పలువురు జలగం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమతో ప్రపంచాన్ని జయించిన లోక రక్షకుడు ఏసు ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి): క్రైస్తవుల అత్యంత భక్తిశ్రద్ధల, 40 రోజులు ఉపవాస దీక్ష చేసి శుభ శు





క్రవారం పండుగను పట్టణ, మండలంలో అన్ని చర్చిలలో శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. పట్టణంలోని జ్యోతి నిలయం చర్చి ఫాదర్ లు కృపాచారి,మోరియో,జాన్ యేసు వారి ఆధ్వర్యంలో సిలువతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొని సిలువ యాత్ర సాగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రేమతో ప్రపంచాన్ని జయించినాడు అని, ప్రపంచ చరిత్రనే తిరగరాసిన మహనీయుడని, విశ్వవ్యాప్తానికి రక్షణ కోసం ఆయన త్యాగం చేసుకొని జీవితాన్ని ముగించారని, మనుషుల చేసిన పాపాల కోసం,మనిషి రూపంలో దేవుడు వస్తాడని నిదర్శనానికి ఆయన చూపించాడని అన్నారు.

ఆనాడు ఏసుప్రభువు కొట్టినా,ఉమ్మి వేసినా,ఎదురు తిరగలేదని ఎందుకు కొడుతున్నారు అని కూడా అడగలేదని అన్నారు. అన్ని దేవాలయాలులో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్రైస్తవులు ఉపవాసంతో, ఆయన సిలువ మూడు గంటల వరకు పాటలతో, భక్తి శ్రద్ధలతో, ప్రార్థనలు జరిపించినారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, మత పెద్దలు, గురువులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

భూ సమస్యల పరిష్కారం కోరకు దరఖాస్తులు చేసుకోవాలి.

గ్రామ సభలను తనీఖీ చేసిన ఇంచార్జ్ కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్





నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం అమలులోకి తీసుకొచ్చిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ అన్నారు. మండలం లోని చెరువుమాధారం, కొత్తకొత్తూరు, సదాశివాపురం గ్రామాలలో శుక్రవారం రెవిన్యూ గ్రామ సభలను నిర్వహించారు. ఈ సభలను ఆకస్మికంగా పరిశీలించారు. దరఖాస్తు పూర్తి చేసే విధానం ను, రిజిష్టర్ నమోదు ఇతరత్రా వివరాలను హెల్ప్ డెస్క్ వద్దకు స్వయంగా పరిశీలించారు. పలు సూచనలు చేశారు. రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...రైతులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సభల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం ను అమలు లోకి తీసుకొచ్చారని అన్నారు. రైతుకు భూమికి మధ్య బంధాన్ని కాపాడేలా భూ భారతి చట్టం వచ్చిందని అన్నారు. ఈ చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్వోఆర్, మార్పులు, చేర్పులు, వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రతీ ఒక్కరికి సులభంగా అర్థమయ్యేలా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందని అన్నారు. రికార్డులలో తప్పులు సవరణ కు అవకాశం ఉందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని అన్నారు. చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.

భూదార్ కార్డుల జారీ జరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని అన్నారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని అన్నారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి,ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్ వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం చట్టం లో ఉందని అన్నారు. హక్కుల రికార్డులో తప్పుల సవరణ కు, భూమి హక్కులు ఉందని అన్నారు. రికార్డులలో లేని వారు హక్కుల రికార్డులలో నమోదు చేయించుకోవటానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. చెరువుమాధారంలో 168, సదాశివాపురం లో .48, కొత్తకొత్తూరు సభలో 28 దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇంచార్ ఎం. రాజేశ్వరీ, ఆర్డీవోనర్సింహారావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ లు వి.వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, బీ.రవి, సోసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాపసభ



హైదరాబాద్(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో దాదాపు మూడున్నర దశాబ్దాలు వివిధ పత్రికలు, టీవీ ఛానళ్ళలో రిపోర్టర్ గా పనిచేసిన సీనియర్ జర్నలిస్టు, నిలువుటద్దం పత్రిక ఎడిటర్ కీర్తి శేషులు యడ్లపల్లి నాగరాజు సంతాపసభ ఈనెల 20వ తేదీ జరుగుతుందని సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య తెలిపారు. నాగరాజు మిత్ర బృందం జర్నలిస్టులు నిర్వహిస్తున్న ఈ సంతాపసభ ఆదివారం ఉదయం 10.30 గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న జరిగే సంతాప కార్యక్రమంలో పలువురు సీనియర్ పాత్రికేయులు పాల్గొంటారని, జర్నలిస్టులు తప్పకుండా పాల్గొని మన తోటి జర్నలిస్టు కీ.శే నాగరాజుకు సంతాపం తెలియజేస్తూ.. నివాళులు అర్పించాల్సిందిగా మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు.

## వెదర్ యాప్ ను ప్రవేశపెట్టిన సివిల్ సప్లై కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక సివిల్ సప్లై కమిషనర్ పంట నష్టము మరియు మానవ నష్టము జరగకుండా వెదర్ యాప్ ను ప్రవేశపెట్టినారు. ఈ యాప్ జిల్లాలోని పీపీసీ సెంటర్ల వద్ద ఎప్పుడు





వర్షం పడుతుంది ఎన్ని గంటలకు వర్షం పడుతుంది అన్నది సమాచారం కరెక్ట్ గా ఇస్తుంది అందువల్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని పంట నష్టం జరగకుండా కాపాడుకోవచ్చును. జిల్లా పౌర సరఫరాల అధికారి, ఖమ్మం ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగ చేసుకోవాల్సిందిగా కోరి ఉన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి ఖమ్మం శుక్రవారం పాలేరు తిరుమలాయపాలెం మండలాలలోని పి పి సి సెంటర్లను సందర్శించినారు. జిల్లాలో ఇప్పటి వరకు ఫైన్ రకం: 8646.520 మరియు కామన్ రకం 1982.240 మొత్తం 10628.760 %మీం% ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపినారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం సన్నరకం దాన్యమునకు ప్రోత్సాహంగా అందించే బోనస్ జిల్లాలో ఇప్పటి వరకు రబీ సీజన్లో 115 రైతులకు 10864.8 %శ్రీం% పంటకు గాను 54,32,400.00 రైతుల ఖాతాలో నగదు పడిందని తెలిపినారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

రఘునాధపాలెం ప్రజా జ్యోతి
మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం క్రిస్టియన్ సోదరులు, చర్చి ఫాదర్లు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే వేడుకలు ను విచారణ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలు పాపటపల్లి,కోయచిలక, మరియాపురం, వేపకుంట్ల, రఘునాధపాలెం, ఉన్నటువంటి విశ్వాసలు అందరూ కూడా గుడ్ ఫ్రైడే రోజు నిర్వహించే శిలువ యాత్రలో భక్తితో పాల్గొని ఆరోజు ఏసుప్రభు వారు సెలవు మీద పడినటువంటి పాటులను గుర్తు చేసుకోవటం జరిగినది. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువ మార్గము కార్యక్రమం పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.

ఈ శిలువ యాత్రలో ముఖ్య అతిథులుగా క్రీస్తు జ్యోతి కాలేజ్ తల్లాడ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ కొరివి తోమస్ , కొమరవల్లి జోసెఫ్, ఈ కార్యక్రమంలో పైరబత్తిని ఉపేందర్ సంఘ పెద్దలు తురిగంటి సూర్యం, లాలు, అనిల్, భారత్ మంద బుచ్చిబాబు,నాగేశ్వరరావు,గాజుల కృష్ణారావు, ముత్తయ్య,గ నరసింహారావు,కొండ్రు రాంబాబు, గాజుల గోపాలరావు, అన్ని గ్రామాల ఉపదేశులు అన్ని గ్రామాల విచారణ పెద్దలు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సిలువ యాత్రలో పాల్గొని వారి యొక్క పాపాలను నుంచి విముక్తి చేసుకోవడం జరిగినది.క్రిస్టియన్ సోదర సోదరీమణులు, చర్చి పాస్టర్లు, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండుకి సన్మానం

జమ్మికుంట, ఏప్రిల్18( ప్రజాజ్యోతి ): జమ్మికుంట పట్టణంలోని స్థానిక చాణిక్య డిగ్రీ కళాశాలలో దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండు కి జమ్మికుంట మండలంలోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల



పాండు గారికి సన్మానం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని పలు సామాజిక ఉద్యమాలలో, దళిత బహుజన ఉద్యమంలో పాల్గొని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమాలు నడిపించినందుకు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అంబేద్కర్ జయంతి రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో బత్తుల పాండు కి దళిత రత్న అవార్డు ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు, నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కన్నీటిని తుడవటానికే భూభారతి చట్టం



మొదటిపేజీ తరువాయి..

బుద్ధ ప్రకాష్,జిల్లా కలెక్టర్ దివాకర లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పేదల కన్నీటిని తీర్చేందుకే భూ భారతిచట్టాన్ని తీసుకొచ్చాం అని అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేనిరాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తామన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూమి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో 2020-ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతం లోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025-భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాస గృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఏ కార్యాలయంను అనుసంధానించే టోల్ ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. గిరిజన,గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 2020 ధరణి చట్టంలో సాదాబైనమా అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందని అన్నారు. గతంలో రైతులు సాదా బైనామా కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న 9లక్షల 24 వేల దరఖాస్తులలో సరైన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తులో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుండి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూ భారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. నాయకుల స్వార్థం కోసం గాని,వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని,పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని,కుల,మత,వర్ణ, వర్గ,ప్రాంతీయ,పార్టీలకు అతీతంగా ప్రతిపేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలని అన్నారు. రైతులు తొందర పడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు లోనుకావద్దని అన్నారు. రైతులకు భూ భారతి చట్టం అమలు విషయంలో ఏవైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంత్రి కొండ సురేఖ



మాట్లాడుతూ.. భూ భారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటుచేశారని తెలిపారు. రైతులు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. చట్టాల అమలులో అధికారులపాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. భూభారతిలో తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని,తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులయ్యారని,నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చారని అన్నారు. కాస్తులో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందని,భూమి రైతుకు ఆదాయం బలమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నవడ్లకు రూ. 500 రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్నవడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తుందని అన్నారు. ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని,అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్ల రూపాయల రైతుబంధు దిగమింగారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని,నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలుచేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రజాప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధశాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ రామ కృష్ణారావు మాట్లాడుతూ.. భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. ఈచట్టంపై అవగాహన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడి చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా,ఏ భూమిపై కాస్తు లో ఉన్నారో,వారిఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ..రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు పథకాలను అన్నింటిని అమలు చేస్తున్నామని,ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు,వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ..గత ప్రభుత్వ పాలకులు ధరణిపేరుతో రైతులను దగాచేశారని,గత పది ఏళ్ళుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలం అయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు గురి చేశారని,దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశ్యంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాల్లో పని చేస్తున్న రెవెన్యూ అధికారులు రైతులను ఎవరిని ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందు పరచడం జరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ,ఆర్డీఓ,జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ



చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్,సరిహద్దులు,పూర్తి వివరాలు ఏర్పాటుచేసి ప్రతి భూమికి భూధార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారులు చట్టబద్ధంగా స్థానిక తహశీల్దార్,ఆర్డీఓ,జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందన్నారు. భూభారతిచట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరుకూడామధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్,రెవెన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్,ఆర్డీఓ వెంకటేష్,జిల్లా అధికారులు, మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు,సా%శీ%స్కృతిక కళాకారులు,రైతులు, ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ- చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్య్ర సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు.

తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ- చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు.

బీఆర్ఎస్ హయాంలో హైటెక్ సిటీ-లో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరు-కై-న రోడ్లు సైతం నిర్మించారన్నారు. జీహెచ్ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిలైట్లు- కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు- వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టు-బడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అరికట్టడంతోపాటు- సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు.

సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి, సోమాజిగూడ, ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీ-కి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.




## గాలి కుంటు టీకాలు తప్పకుండా వేయించాలి

మోమిన్ పేట్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)
మోమిన్ పేట్ మండల పరిధిలో పశువులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ పశువులకు గాలి కుంటు టీకాలు తప్పకుండా వేయించాలని పశువుల డాక్టర్. తెలిపారు. పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు



వేయించి పశువులకు భద్రత కల్పించాలని వారు మండల ప్రజలకు సూచించారు. శుక్రవారం నాడు మండల పరిధిలోని అమ్రాది కుర్దు గ్రామంలో పశువులకు గాలికుంటూ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ మహమూద్ ఓయస్ రత్నం పాల్గొన్నారు.

## ట్రైన్‌లో అత్యాచారం ఘటన అంతా ఉత్తిదే

మొదటిపేజీ తరువాయి..

ఎటు-వంటి ఆధారాలు ఆమె చెప్పిన కథనాలను సమర్థించలేదని పోలీసులు తేల్చారు. విచారణలో చివరికి యువతి అసలు విషయం వెల్లడించింది. రీల్స్ చేస్తూ ట్రైన్ నుంచి జారిపడిన విషయాన్ని దాచిపెట్టి, అత్యాచారం జరిగినట్టు అబద్ధం చెప్పినట్టు- ఒప్పుకుంది. పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకుని, ఎటు-వంటి అత్యాచారం జరగలేదని నిర్ధారించి కేసును మూసివేశారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967